


8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 29 అక్టోబర్ 2023 | www.navatelangana.com

అందోల్ సెంటిమెంట్

- 1952లో అందోల్ నియోజకవర్గం ఏర్పాటు
- ఉమ్మడి జిల్లాలోని అతి పెద్ద నియోజకవర్గం
- 1967లో జనరల్ నుంచి ఎస్సీకి రిజర్వ్



నవతెలంగాణ జోగిపేట

అందోల్ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే సెంటిమెంట్ కొనసాగుతోంది. అందోల్‌లో ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడో రాష్ట్రంలో అదే పార్టీ అధికారంలోకి వస్తోంది. 1984 నుంచి పరిస్థితి కంటిన్యూ అవుతోంది. అందోల్ నియోజకవర్గం 1952 సంవత్సరంలో ఏర్పాటైంది. ఇప్పటివరకు ఇక్కడ 16 పర్యాయాలు ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్, టీడీపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు రాజనర్సింహ, మల్యాల రాజయ్య, బాబూ మోహన్, దామోదర్ మంత్రులుగా పని చేశారు. ఆయా పార్టీలకు భిన్న విజయాలను చేకూర్చడంలో అందోలు తన చరిత్రను తిరగరాస్తోంది. మొదట్లో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. 1985లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. మళ్లీ కాంగ్రెస్, తరువాత టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 1967లో జనరల్ నుంచి ఎస్సీకి రిజర్వ్‌డ్ చేశారు. నాడు రాజనర్సింహ కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. ఈ నియోజవర్గంలో 2 లక్షల 25 వేల 714 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు లక్ష 13 వేల 646, పురుష ఓటర్లు లక్ష 12 వేల 68 మంది ఉన్నారు. నియోజకవర్గంలో అందోల్, పుల్కల్, చౌటకూర్, మునిపల్లి, రాయికోడ్, రేగోడ్, వట్‌పల్లి, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాలు, అందోల్–జోగిపేట మున్సిపాలిటీ ఉన్నాయి. ఈ నియోజకవర్గం సంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. మెదక్

2లో...



కాంగ్రెస్ విజయభేరి యాత్ర

- నేడు సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్‌లో ప్రచారం
- రాహుల్‌గాంధీ కాదు...ఖర్గే, డీకే శివకుమార్
- భారీ జన సమీకరణకు ఏర్పాట్లు
- రెండు చోట్ల కార్నర్ సభలు
- మెదక్‌లో పాదయాత్ర
- కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ పెంచనున్న బస్సుయాత్ర


నవతెలంగాణ–మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం పూరించింది. ఇప్పటికే రెండు విడతల్లో అభ్యర్థుల్ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రచార రంగంలోకి దూకింది. పార్టీ అధినేతలు విజయభేరి యాత్ర పేరిట నియోజకవర్గాల్ని చుట్టేస్తున్నారు. విజయభేరి పేరిట నిర్వహిస్తున్న బస్సుయాత్ర సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్ నియోజకర్గాల్లో పర్యటించనుంది. ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేసేందుకు మూడు నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు భారీ జన సమీకరణకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ మ్యానిపెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లేదుకు ప్రయత్నిస్తుంది.

2లో...

సమయపాలనలో ఇష్టారాజ్యం

- పోతులబొగుడ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తీరుపై స్థానికుల మండిపాటు
- ఏడు మందిలో ప్రారంభసమయానికి ఒక్కరే హాజరు
- ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సెలవులో కొందరు



నవతెలంగాణ–వట్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదు. దీంతో విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతున్నది. మండలంలోని పోతులబొగుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇదే సమస్య తరచూ వేధిస్తున్నది. ఉపాధ్యాయులు ఇష్టారీతిన పాఠశాలకు

2లో...

ఓటు హక్కు వినియోగించుకోవాలి



2లో...

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి



2లో...

ఓటు హక్కు వజ్రాయుధం



2లో...

కాంగ్రెస్‌లో బగ్గుమన్న విభేదాలు



2లో...

పాలస్తీనాపై దాడులు ఆపాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి, పటాన్‌చెరు, మెదక్‌లో నిరసన ప్రదర్శన

2లో...





మీకు తెలుసా!

నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి, మనూరు, కల్హేర్, నారాయణఖేడ్ మండలాలున్నాయి. పునర్విభజనలో భాగంగా మెదక్ నియోజకవర్గం నుంచి పెద్దశంకరంపేట మండలం కొత్తగా విలీనమైంది. గతంలో ఈ నియోజకవర్గంలో ఉన్న న్యాల్‌కల్ మండలం జహీరాబాద్ సెగ్మెంట్‌లో, రాయికోడ్ మండలంలోని 11 గ్రామాలు అందోల్(ఎస్సీ) సెగ్మెంట్‌లో కలిశాయి. మనూరు మండలంలోని 11 పంచాయతీలను వేరు చేసి కొత్తగా నాగల్‌గిద్ద మండలం ఏర్పాటు చేశారు.

సమయపాలనలో ఇష్టారాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

వస్తూ.. ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సెలవులపై వెళు తున్నారు. ఇదే విషయంపై పలుమార్లు కొందరు ప్రశ్నించిన ఘటనలూ ఉన్నాయి. శనివారం కూడా పాఠశాల ప్రారంభసమయానికి ఏడు మంది ఉపాధ్యాయుల్లో ఒకరూ మాత్రమే హాజరయ్యారు. దీంతో ఉపాధ్యాయులపై తీరుపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. మండలంలోని పోతులబొగుడ ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు మొత్తం 50 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలో ఏడు మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పాఠశాల పనిమీద శనివారం వట్‌పల్లికి వెళ్లారు. అలాగే మరో ఉపాధ్యాయుడు సెలవులో ఉండగా.. రవాణా సౌకర్యం కొరతతో ఇంకో ఉపాధ్యాయుడు 11 గంటల వరకు పాఠశాలకు చేరుకున్నాడు. కానీ మిగతా వారు మాత్రం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడికి కూడా ఎలాంటి సమాచారం లేకుండా సెలవు తీసుకున్నారు. అంతేకాకుండా వారు సమయపాలన కూడా సరిగ్గా పాటించడం లేదని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులను మచ్చిక చేసుకుని.. పాఠశాలకు రాకున్నా.. వచ్చినట్టు హాజరు వేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. కాగా సమయపాలన ఎందుకని పాటించడం లేదని ఎస్ఎంసీ చైర్మెన్ వీరన్న పలుమార్లు ఉపాధ్యాయులను ప్రశ్నించారన్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ.. వారు పట్టించుకోకపోవడంతో ఉపాధ్యాయులు తీరు మార్చుకోవడం లేదని చెబుతున్నారు.

అంతా షరా మామూలైంది



11, 12 గంటలకు రావడం.. మూడు గంటలు కాకముందే వెళ్లిపోవడం ఉపాధ్యాయులకు పరిపాటైంది. ఎప్పుడన్నా ఒకసారి ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లారని మిగతా సిబ్బందిని ప్రశ్నించగా.. ఇప్పుడే పర్సనల్ పని మీద బయటకు వెళ్లారని మిగతా సిబ్బంది చెప్తుతుంటారు. ఒకరి తప్పులను ఒకరు కప్పిపుచ్చుకుంటారు. విధులకు హాజరుకాని ఉపాధ్యాయులను ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెనుకోసుకు వస్తుంటారు.

- దుర్గేష్, గ్రామ యువకుడు

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు



సమయపాలన పాటించకపోవడం సరికాదు. ఈ విషయమైఎన్నోసార్లు ఉపాధ్యాయులను ప్రశ్నించాను. అయినప్పటికీ వారు మాత్రం తమ వైఖరిని మార్చుకోవడం లేదు. విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై జిల్లాస్థాయి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా కృషి చేయాలి. ఉపాధ్యాయుల తీరు మారకపోతే మాత్రం మండల స్థాయిలో ఆందోళన చేపడతాం.

- మాది వీరన్న, ఎస్ఎంసీ చైర్మెన్

ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ సంగారెడ్డి

రానున్న శాసనసభ ఎన్నికల్లో ప్రజలు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ఓటు హక్కుపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఓటర్లు తప్పని సరిగా బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటరుగా నమోదుకాని వారందరూ ఈ నెల 31 వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. బైక్ ర్యాలీలో అదనపు ఎస్పీ అశోక్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్ఓ నగేష్, స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

నవతెలంగాణ - మెదక్

అత్యవసర సేవల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్, అగ్నిమాపక, రవాణా, బీఎస్ఎన్ఎల్, రైల్వే, వైద్య వంటి అత్యవసర శాఖలు నవంబర్ 7వ తేదీలోగా నిర్దీత ఫారం-12(డి) భర్తీ చేసి రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. 80 సంవత్సరాల వయస్సు పైబడిన సీనియర్ సిటిజన్లకు, 40 శాతానికిపైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు కోవిడ్ పాజిటివ్ కలిగిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు ఉందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారి, అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడులు ఆపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి, పటాన్‌చెరు

అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి పశ్చిమ దేశాల అండతో అక్టోబర్ 7 నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధకాండను, అమానుష దాడులను తక్షణం ఆపాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సంగారెడ్డి పట్టణంలోని స్థానిక సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమల ఎదుట ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేశం, సాయిలు.. పటాన్‌చెరులో సీఐటీయూ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గత 20 రోజులుగా పాలస్తీనాపై గాజాను కేంద్రంగా చేసుకొని ఇజ్రాయిల్ భీకర వైమానిక దాడులతో యుద్ధకాండను కొనసాగిస్తున్నదన్నారు. ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో 2వేల మందికి పైగా చిన్నారులతో సహా సుమారు 6 వేల మంది మత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 10 లక్షల మంది శరణార్థులుగా మారారన్నారు. వేల సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యా యన్నారు. చిన్నారులు, క్షతగాత్రులకు వైద్యం అందించేందుకు గాజా ఆస్పత్రులకు జనరేటర్లకు కావాల్సిన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. గాజాకు మానవతా సహాయం అత్యవసరంగా అవసరమున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) సైతం అంతర్జాతీయ సమాజానికి చేసిన విజ్ఞప్తి.. అక్కడి తీవ్రతను వెల్లడిస్తున్నదన్నారు. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద వైఖరిని ప్రపంచ హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ కూడా తీవ్రంగా విమర్శించిందన్నారు. ఇప్పటికైనా ప్రపంచ వ్యాప్తంగా శాంతికాముకులు కోరుతున్న విధంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలన్నారు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో బాధిత పాలస్తీనా ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం యావత్తూ సంఘీభావం తెలుపుతున్నదన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీఐటీయూ నాయకులు యాదగిరి, అశోక్, మహేష్, దత్తు, లక్ష్మం, దుర్గయ్య, మహేష్, రమాదేవి, లక్ష్మీ, శారద, రాజు, పటాన్‌చెరులో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, మనోహర్, శాంత కుమార్, యాదయ్య, రోషన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం నిలిపివేయాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

నవతెలంగాణ - మెదక్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మెదక్ జిల్లా ప్రజా సంఘాల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య 942 నుంచి మూడు వర్గాల ప్రజల మధ్య సరిహద్దులు, వారి ప్రార్థన మందిరాలు, మసీదులు, భూభాగంలో ఉన్న ఇతర సమస్యలపై ఒకరిపై ఒకరు దాడులు చేస్తుండటంతో వేల మంది మృతి చెందారన్నారు. పాలస్తీనాపై అమెరికా లాంటి దేశాల సూచనలతో ఇజ్రాయిల్ దాడులు చేయడం తగదన్నారు. సహాయక చర్యలను ఇజ్రాయిల్ అనుమతించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉగ్రవాద సంస్థలకు ఒక దేశపు భద్రతా దళాలకు తేడా ఏంటని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, ఉపాధ్యక్షులు మల్లేశం, నర్సమ్మ, బాలమని, కడారి నాగరాజు, నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ విజయభేరి యాత్ర

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాల్ని కైవసం చేసుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఇప్పటికే 9 నియోజకవర్గాల్లో అభ్యర్థుల్ని ప్రకటించిన ఆ పార్టీ తాజాగా విజయభేరి యాత్రకు శ్రీ కారం చుట్టింది. కర్నాటకకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఓటర్లను తమ వైపుకు తిప్పుకోవాలని చూస్తోంది. ఖర్గే, డీకే శివకుమార్ ఇద్దరు కీలక నేతలు కూడా కర్నాటక రాష్ట్రానికి చెందిన వారు కావడంతో ఆ రాష్ట్ర సరిహద్దుల్లో పర్యటిస్తే కాంగ్రెస్‌కు కలిసొస్తుందని ఆశిస్తున్నారు.

నేడు విజయభేరి యాత్ర

కాంగ్రెస్ చేపట్టిన విజయభేరి బస్సు యాత్ర ఆదివారం సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పర్యటించనుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ యాత్రలో పాల్గొననున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సంగారెడ్డి పట్టణానికి యాత్ర చేరుకుంటుంది. స్థానిక గంజ్ మైదానంలో కార్నర్ సభ నిర్వహించనున్నారు. ఈ సభలో ఖర్గే, డీకే శివకుమార్, రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ప్రసంగించనున్నారు. 3 గంటలకు సంగారెడ్డి ప్రచారం ముగిశాక అక్కడి నుంచి మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రానికి సాయంత్రం 4 గంటలకు యాత్ర చేరుకుంటుంది. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్నర్ సభలో కాంగ్రెస్ పార్టీ జాయతీ, రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారు. 5 గంటలకు సభ ముగించుకుని అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు మెదక్ పట్టణానికి యాత్ర చేరుకుంటుంది. స్థానిక చర్చ్ మైదానంలో నిర్వహించే సభలో ఖర్గే, శివకుమార్, రేవంత్‌రెడ్డి ప్రసంగిచనున్నారు.

ఖర్గే యాత్రకు భారీ జనసమీకరణ

బీఆర్ఎస్ అభ్యర్థులకు ధీటుగా ఎన్నికల ప్రచారాన్ని సాగించేందుకు కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లకు పూనుకుంది. ఈ యాత్రలో జాతీయ నాయకులు పాల్గొంటున్నందున భారీ జనసమీకరణ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థులు కసరత్తు చేశారు. సంగారెడ్డి సభకు 30 నుంచి 50 వేల మంది కాంగ్రెస్ శ్రేణుల్ని సమీకరించేందుకు ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించి మండలాలు, గ్రామాల వారిగా టార్గెట్ ఇచ్చి జన సమీకరణకు బాధ్యతలు అప్పజెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఇదే నియోజకవర్గంలో రాహుల్‌గాంధీ నిర్వహించిన జోడోయాత్రకు కూడా భారీ ఎత్తున జనసమీకరణ చేశారు. తెల్లవారు జామున ప్రారంభమైన రాహుల్ యాత్రకు అనువ్య రీతిలో కాంగ్రెస్ కార్యకర్తల్ని సమీకరించారు. రాహుల్ గాంధీ సైతం జగ్గారెడ్డితో కలిసి బంజార నృత్యం చేసి ప్రజల్ని ఆకట్టుకున్నారు. అదే తరహాలో ఖర్గే వస్తున్న సభకు కూడా భారీ ఎత్తున జనసమీకరణ చేయనున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తోపాజి అనంతకిషన్ తెలిపారు.

నర్సాపూర్‌లో నిర్వహించే సభకు కూడా కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల్ని సమీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. మెదక్‌లో జరిగే సభకు మైనంపల్లి రోహిత్‌కుమార్ భారీ జనసమీకరణ ఏర్పాటు చేశారు. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న రోహిత్ తొలి ఎన్నికల సభ కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

కాంగ్రెస్‌లో బగ్గుమన్న విభేదాలు

- రెబల్‌గా బరిలో ఉంటాం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ హత్నూర

కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ఆవుల రాజిరెడ్డి బీఆర్ఎస్ కోవర్టని, అభ్యర్థి విషయంలో పార్టీ పునరా ఆలోచించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. హత్నూర మండలం సాదుల్లానగర్‌లో శనివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయాలను వ్యతిరేకంగా నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించడం బాధాకరమన్నారు. రాజిరెడ్డి వ్యక్తిగతంగా పైరవీలు చేస్తూ బ్రోకర్‌గా వ్యవహరిస్తూ ఇతర పార్టీలకు కోవర్టుగా వ్యవహరిస్తూ పార్టీని అడ్డు పెట్టుకున్నాడని విమర్శించారు. అభ్యర్థి విషయంలో పార్టీ పునరాలోచించుకోవాలని, లేనిపక్షంలో రెబల్గా పోటీలో ఉండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి రాహుల్ గాంధీకి, రాష్ట్ర అధ్యక్షుడికి కలుస్తామన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమనే అభిప్రాయం మేరకే నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీని వారి సంక్షేమం కోసం కృషి చేసే నాయకులను ప్రకటిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్, హత్నూర, వెల్దుర్తి మండల అధ్యక్షులు మల్లేశం, కరె కృష్ణ, మహేశ్వర్ రెడ్డి, ఎంపిటిసి అశోక్, కాగజ్ మద్దూర్ సర్పంచి శివ కుమార్ మహిళా అధ్యక్షురాలు సుజాత సత్యం నాయకులు సందీప్ ప్రసాద్ మణిదీప్ ఆంజనేయులు దేవి సింగ్ అజ్మత్ అలీ వెంకటేశం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఏసీపీ ఎం.రమేష్ అన్నారు. పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం గజ్వేల్ మండలం జాలిగామలో ఏసీపీ ఎం.రమేష్, సీఐ జాన్‌రెడ్డి, అదనపు సీఐ రంగకృష్ణ, కేంద్ర బలగాల అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలు, ఓటు హక్కు విలువలపై అవగాహన కల్పించారు.

కేసీఆర్‌కే ఆర్ అండ్ ఆర్ కాలనీ మద్దతు

నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ ముంపు గ్రామం, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు సీఎం కేసీఆర్‌కు మద్దతు ప్రకటించారు. శనివారం ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిని కలిసి సీఎం కేసీఆర్ వెంటే పల్లెపహాడ్ గ్రామస్తులమంతా ఉంటామని వెల్లడించారు. రెండు రోజుల్లో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి తీర్మాన పత్రాన్ని అందజేయను న్నట్లు తెలిపారు.

అందోల్ సెంటిమెంట్

(మొదటిపేజీ తరువాయి): జిల్లాలోని రేగోడు, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాలను ఇందులో చేర్చారు.

అందోల్ శాసనసభ్యులు

1952	వెంకట రాజేశ్వర జ్యోషి	(కాంగ్రెస్)
1957	బస్వ మాణయ్య	(స్వతంత్ర)
1962	ఎస్.లక్ష్మీదేవి	(కాంగ్రెస్)
1967	రాజనర్సింహా	(కాంగ్రెస్)
1972	రాజనర్సింహా	(కాంగ్రెస్)
1978	రాజనర్సింహా	(కాంగ్రెస్)
1983	హెచ్.లక్ష్మణ్ జీ	(కాంగ్రెస్)
1985	మల్యాల రాజయ్య	(టీడీపీ)
1989	దామోదర్	(కాంగ్రెస్)
1994	మల్యాల రాజయ్య	(టీడీపీ)
1998	పి.బాబూమోహన్	(టీడీపీ)
1999	పి.బాబూమోహన్	(టీడీపీ)
2004	దామోదర్	(కాంగ్రెస్)
2009	దామోదర్	(కాంగ్రెస్)
2014	బాబూమోహన్	(టీఆర్ఎస్)
2018	క్రాంతి కిరణ్	(టీఆర్ఎస్)

మండలాలవారీగా ఓటర్లు

అందోల్	46,109
పుల్కల్	22,326
చౌటకూర్	17,138
మునిపల్లి	32,866
రాయికోడ్	31,787
రేగోడు	18,374
వట్టిపల్లి	25,055
అల్లాదుర్గం	23,304
టేక్మాల్	28,450

ఓటే ప్రధాన ఆయుధం



- అడిషనల్ కలెక్టర్ రమేష్

నవతెలంగాణ- కౌడిపల్లి

ప్రజలకు ఓటే ప్రధాన ఆయుధమని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ కుమార్ తెలిపారు. కౌడిపల్లిలో అధికారులకు ఓటు హక్కుపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు అనేది ఒక వెపన్‌లాంటిదని, అలాంటి ఓటును అమ్ముకోవద్దని అడిషనల్ కలెక్టర్ రమేష్ సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేస్తే రాష్ట్రానికి, దేశానికి మంచి చేసిన వారవుతారని తెలిపారు. ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లాలో 100శాతం పోలింగ్ జరిగేలా అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటారన్నారు. నిజాయితీగా ఓటేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుందన్నారు. డబ్బు, మద్యం, బంగారు ఆభరణాలకు ప్రలోభాలకు గురికాకుండా సేవ చేసే



అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి రాజారెడ్డి, జిల్లా శిశు సంక్షేమ అధికారిని బ్రహ్మజీ, సిడిపిఓ హేమ భార్గవి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో సంగమేశ్వర్, విద్యా కమిటీ చైర్మన్ జగన్, బిఎల్ఓలు ఉన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్, అదనపు ఎస్పీ మహేందర్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఓటరు నమోదు ప్రాముఖ్యతపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఓటు బ్రహ్మాస్త్రం లాంటిదని దేశాన్ని ప్రభావితం చేసే శక్తి, దేశంలో ఉన్న ప్రజలందరికీ ఓటు విలువ సమానంగా ఉంటుందన్నారు. అందుకోసం ఓటు హక్కును దుర్వినియోగం చేయకూడదన్నారు. ఈ నెల 31 వరకు ఓటరుగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. నవంబర్ 10 నుంచి 25 తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్‌లు అందజేస్తామన్నారు. అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీ-విజిల్ యాప్ పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి నాగరాజు, తహశీల్దార్ గఫ్ఫార్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, ఏపీవో మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలోచన విధానం గొప్పది

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

వాల్మీకి ఆలోచన విధానం గొప్పదని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి ఆలోచన విధానం గొప్పదని, సమాజానికి విలువైన గ్రంథాలు అందించారన్నారు. మహర్షి వాల్మీకి కృషి, పట్టుదలకు నిదర్శనమని, మానవ సమాజానికి విలువైన కుటుంబ వ్యవస్థ నిర్మాణానికి ప్రముఖ పాత్ర వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.శంకర్, సహాయ అభివృద్ధి అధికారి నాగరాజు గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థిరాస్తులను కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ తప్పనిసరి : జడ్జి అనిత



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజలు స్థిరాస్తులను కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని నర్సాపూర్ మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు. శనివారం కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థిరాస్తులను కొనుగోలు చేసిన వారు బాండ్ పేపర్‌పైన, తెల్ల కాగితాలపైన విక్రయ నామాలు రాసుకుంటే చట్టరీత్యా చెల్లవన్నారు .తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆదర్శ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, సీనియర్ న్యాయవాది ఎండి జాఫర్ అలీ, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి, న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, రాజు నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

పాపన్నపేట పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు పోలింగ్ విషయమై ఈవీఎంలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రయోగాత్మ కంగా ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ కార్యక్రమంలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొనగా, నలుగురు (విద్యార్థులు) అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించారు. ఈ ఎన్నిక సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు నరేందర్, యశోదల ఆధ్వర్యంలో కొనసాగగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశం, వేణుగోపాల్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు ,నాగరాజు, జరీనా, సుకన్య, పద్మ తదితరులు ఎన్నికల తీరును పరిశీలించారు.

పోలీసు అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం



నవతెలంగాణ-మెదక్ : పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్.మహేందర్ పేర్కొన్నారు. డిజిపి ఉత్తర్వులు, ఎస్పీ పి.రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శనివారం పట్టణంలోని అమరులైన పోలీసు కుటుంబ సభ్యులను జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్.మహేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను కలిసి అమరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరుల కుటుంబ సభ్యులతో ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఏమైనా సహకారం కావాల్సినా, ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, సమస్యలు ఉన్న యెడల పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సీఐ వెంకట్, ఎస్ఐ పోచయ్యలు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



నవ తెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంతో పాటు పాల్వంచ గ్రామంలో శనివారం పారా మిలిటరీ బలగాలు స్థానిక పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. అల్లాదుర్గం సిఐ జార్జ్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఊరుకునేది లేదన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓట్లు వేసుకునే వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. 70 మంది సిబ్బంది గ్రామంలో ఆయుధాలు ధరించి కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే కాంగ్రెస్ విజయభేరీ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోహిత్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ విజయభేరీ యాత్రకు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పి నేత బట్టి విక్రమార్క, రాష్ట్ర అగ్ర నేతలు హాజరవుతున్నట్లు స్పష్టం చేశారు. మెదక్ బోధన్ చౌరస్తా నుంచి యాత్ర మొదలై బస్ డిపో మీదుగా రాందాస్ చౌరస్తా వరకు కొనసాగుతుందన్నారు. అక్కడ సభలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తారన్నారు. ఈ యాత్రకు కాంగ్రెస్ నేతలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతకు డిపాజిట్ గల్లంతవడం ఖాయమన్నారు. అందుకే బీఆర్ఎస్ నాయకులు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతూన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జీవన్ రావు, గంగ నరేందర్, రాజిరెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ తో పాటు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాల పాలవుతాం

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాల పాలవుతామని, 11 సార్లు గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాయన్ పల్లి, శివాయపల్లి, కొంటూర్ తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఏ పథకాన్ని ప్రవేశపెట్టాలన్న ఢిల్లీలో ఉన్న అధిష్టానం నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మనందరి నిర్ణయం మేరకే సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెడతారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అసైన్ భూములు అమ్మకం, కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గం ఓ ప్రయోగశాలగా మార్చిందని, పార్టీ సభ్యత్వం లేని వారికి టికెట్ ఇస్తుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఇక్కడ స్థితిగతులు తెలియకుండా కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతున్నారని ఆరోపించారు. జెడ్పీ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, ఎంపీపీ జమున జయరాం రెడ్డి, హవేలిఘన్పూర్ మెదక్ మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంజా గౌడ్, కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు మాణిక్య రెడ్డి, కిష్టయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-కొల్చారం

రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం కొల్చారం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతుల అవసరాల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని, తాలు లేకుండా తూర్పార పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, ఐసిడిఎస్ పీడీ బ్రహ్మజీ, జిల్లా సైన్స్



అధికారి రాజిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి నాగరాజు, తహశీల్దార్ గఫ్ఫార్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ మనోహర్, సీఈవో కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, ఏపీవో మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పండించిన పంటను రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి



ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మనోహరాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి సూచించారు. శనివారం మండలంలోని లింగారెడ్డిపేట, కూచారం, పర్కిబండ, రంగాయిపల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి స్రవంతి, ఏపీఎం పెంటాగౌడ్, ఏఈవోలు సచిన్, నరేందర్‌గౌడ్‌లతో పాటు మహిళా గ్రూపుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కౌడిపల్లి : అధికార పార్టీకి చెందిన పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్‌తోపాటు ఉపసర్పంచ్, ఇతర బీఆర్ఎస్ నాయకులు శనివారం చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కౌడిపల్లి గోపాల్, బుజరంపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ తొగరి సాయిలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆకుల మధు, లక్ష్మయ్య, కుమ్మరి విట్టల్, బక్క అనిల్, చింతల శ్రీకాంత్, వడ్ల నాని, ముక్క ప్రభాకర్, గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. తమను పార్టీ అగౌర పరచడంతో తన కొడుకు, చిలిపిచెడ్ జెడ్పీటీసీ శేష సాయి రెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రం కృష్ణ గౌడ్, వెంకట్రావుపేట్ ఎంపీటీసీ పాషా, కాంగ్రెస్ నాయకులు రమేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కార్యకర్తల కృషి ఫలితమే టికెట్ వచ్చింది
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

వచ్చే ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితమే తనకు టికెట్ వచ్చిందన్నారు. కార్యకర్తల మేలు మరవలేనిదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలుపరచలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. అయితే ఆవుల రాజిరెడ్డికి టికెట్ వచ్చినందున కాంగ్రెస్ శ్రేణులు ఆయన అభిమానులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- దుబ్బాక
మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14 ,15,17,18 వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించినట్లు బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ తెలిపారు. వ్యాపారస్తులు,ప్రజలకు సీఎం కెసిఆర్ సర్కారు సంక్షేమ పథకాలను వివరించామన్నారు.ఆయన మాట్లాడుతూ,ఆరు నెలల్లో దుబ్బాకను అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పిన ఎమ్మెల్యే రఘునందన్ రావు గెలిచిన మూడేళ్లలో దుబ్బాకకు చేసింది శూన్యమన్నారు. కెసిఆర్ సర్కార్ కు అండగా నిలిచి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని మున్సిపల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఏఎంసీ డైరెక్టర్, మహమ్మద్ ఖలీల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి రాజు, జాకీర్ పలువురున్నారు.

రైతుబంధు ఇవ్వద్దని చెప్పిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



నవతెలంగాణ-మద్దూరు
రైతులకు రైతుబంధు ఇవ్వొద్దని చెప్పిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు ఇస్తున్న రైతుబంధును చూసి ఓర్వలేక రైతులకు రైతుబంధు ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్‌కు భారత దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి చౌకబారు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కు మూడోసారి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ఆయన అన్నారు.రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు కాజా ఆరిఫ్,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బిఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, నాంపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌కు ఉద్యమకారుడి రాజీనామా



నవతెలంగాణ-బెజ్జంకి
గత కొద్ది రోజులుగా మండలంలోని బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తుల రాజీనామాల పర్వం కొనసాగుతూనే ఉంది. శనివారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు చూపుతున్న వివక్ష వల్ల తీవ్ర మనస్థాపానికి గురై అసంతృప్తితో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసినట్టు జెల్లా ప్రభాకర్ జెల్లా ప్రభాకర్ ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారులకు, పార్టీలో నిబద్ధతతో పనిచేసే వారికి సరైన గుర్తింపు, ప్రాధాన్యత ఇవ్వకుండా ఎమ్మెల్యే రసమయి, బీఆర్ఎస్ మండల నాయకులు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని జెల్లా ప్రభాకర్ అవేదన వ్యక్తం చేశారు.గత పదేండ్లుగా సహయసహకాలు అందించిన సోషల్ మీడియా మిత్రులకు ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి



నవతెలంగాణ - సిద్దిపేట
విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉండాలని, మొబైల్స్ వాడకంతో పిల్లలు మానసికంగా దెబ్బతిని మెదడుపై ప్రభావం చూపుతుందని సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవదికర సంస్థ, సిద్దిపేట వారి ఆధ్వర్యములో ప్రభుత్వ పాఠశాలలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తెలిసి తెలియక ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్‌లో అనవసరమైన పోస్టింగ్లు పెట్టి ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్స్ వాడకంతో విద్యార్థులు చదువును నిర్లక్షం చేస్తున్నారని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా విద్యార్థులు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, లాయర్ శ్రీకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఏ. శ్రీనివాస్, నరసింహ రావు, రాజు, ప్రభాకర్ రెడ్డి, ఎల్. మధుసూదన్ రెడ్డి, ఏ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- ప్రాజెక్టులు, చెరువులు, కుంటలపై హక్కులు కల్పించిన కేసీఆర్
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

నవతెలంగాణ- గజ్వేల్
ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేసి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్‌తో కలిసి గజ్వేల్ సమీపంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ సమాజాన్ని నిర్లక్ష్యం చేయగా, అందుకు భిన్నంగా అధికారం చేపట్టింది మొదులు ముదిరాజులను అన్ని రకాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం



తీర్చిదిద్దుతోందని స్పష్టం చేశారు. కోకాపేటలో 5 ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. గజ్వేల్, సిద్దిపేట, సంగారెడ్డి, నిజామాబాద్, మెదక్, జహీరాబాద్, కామారెడ్డి, నారాయణఖేడ్ తదితర ప్రాంతాలలో ముదిరాజుల ఆత్మగౌరవ భవనాలకు స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం కేటాయించినట్లు గుర్తు చేశారు. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై ముదిరాజులకు పూర్తి హక్కులు కల్పించిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కేవలం 2400 మంది మత్స్యకార్మికులు ఉండగా ఆ సంఖ్యను బీఆర్ఎస్ ప్రభుత్వం 6 వేలకు పెంచిందన్నారు. మత్స్య కార్మికులకు సబ్సిడీపై డీసీఎంలు, మోపెడ్లు, టాటా ఏసీలు, మోటార్ సైకిళ్ల అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా రూ.వెయ్యి కోట్లకుపైగా ప్రయోజనం కలిగిందని తెలిపారు. మత్స్య కార్మికులకు చేపలు పట్టే హక్కు కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది ముదిరాజులకు ప్రయోజనం జరిగిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌ల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వాటిని ముదిరాజులు సంఘటితంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని వివరించారు.

ధర్మాజీపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-దుబ్బాక
కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మెట ఏసురెడ్డి మాట్లాడుతూ, దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. దుబ్బాక మున్సిపల్ యూత్ అధ్యక్షుడు బురాని శ్రీకాంత్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గట్టు శ్రీకాంత్,సోషల్ మీడియా ఇన్చార్జ్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాస మధు, నాయకులు ఎల్లయ్య, నస్కంటి నర్సింలు, తుపాకి స్వామి, శివరాజం గౌడ్, బత్తుల నాంపల్లి, బురాని ప్రసాద్, తలారి రవి, గట్టు బాబు, శశి, విజయ్ కుమార్, పుల్లూరి రాములు పలువురు పాల్గొన్నారు.

మహిళ చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-చేర్యాల
చేర్యాల మండలం గుర్జ కుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి చేర్యాల సీఐ పి.సత్యనారాయణరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బాలికలు,మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని. దీనిలో భాగంగా బాల్య వివాహాలు, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి వివరించారు.సోషల్ మీడియా యొక్క పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సెల్ఫ్ డిఫెన్స్ ,డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గురించి తెలిపారు. గృహహింస, వరకట్నం, శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గూర్చి, స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ బృందం కానిస్టేబుల్ సైదయ్య మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు మల్లేశం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- దళిత్ సమ్మిట్ సిద్దిపేట రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్
భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని, అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సమాజ సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రాష్ట్రవ్యాప్తంగా చేయాలని దళిత్ సమ్మిట్ రాష్ట్ర నేతలు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,లు పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన సిద్దిపేట గురువారెడ్డి భవన్‌లో శనివారం దళిత సమ్మిట్ జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్కైలాబ్ బాబు, శంకర్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదని.. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని, కార్పొరేట్ బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తల్లొగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రభుత్వ రంగ పెట్టుబడిలను ఉపసంహరించుకోవడం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు. విస్తారమైన ప్రైవేట్ రంగంలో ఉపాధిలో రిజర్వేషన్ల అమలు చేయకపోవడం వలన ఉన్నత విద్య చదివిన దళిత విద్యార్థులు ఉపాధిక దూరం అవుతున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణలో దళితుల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములన్ని కేంద్రీకరించి లాక్కుంటున్నారని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పెత్తందారుల ఒత్తిడి వలన ఉపాధి పనికి నిధులు తగ్గించి పనిని ఎత్తేయాలని కుట్ర చేస్తుందన్నారు. పట్టణాలలో ఉపాధి పని పెట్టాలని చేస్తున్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదని, తెలంగాణలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసిందని.. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదన్నారు. అంటరానితనం కుల వివక్షను పాలకులే పెంచి పోషిస్తున్నారని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ జిల్లా నాయకులు రమేష్ ఎల్లయ్య యాదగిరి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాం సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ బి శ్రీనివాస్ బాల కిషన్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబాషి సంజీవ్,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామగల్ల నరేష్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి చొప్పరి రవికుమార్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్,వివిధ సంఘాల నాయకులు రవి కుమార్, శంకర్, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వాళ్లకు పట్టం కట్టాలి

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ – రాయపోల్
మాయ మాటలు చెబుతూ ప్రగల్భాలు పలికే వాళ్లకు కాదు... ప్రజల కోసం పనిచేసే వాళ్లకు పట్టం కట్టాలని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికలు రాగానే జెండాలు మార్చుకోవడం సాధారణంగా మారిపోయిందని, గల్లీలో నిస్వార్థంగా కార్యకర్తలు పని చేస్తుంటే కొందరు నాయకులు మాత్రం స్వార్థం కోసం, డబ్బు సంచుల కోసం పార్టీలు మారుస్తూ రాజకీయ జీవితం ఇచ్చిన పార్టీకి తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. శనివారం రాయపోల్ మండలం మంతూర్, అనాజిపూర్, చౌదరి పాలెం, చిన్న మాసాన్‌పల్లి, చిన్న అరేపల్లి, లింగారెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ మారగానే ఈ నాయకుడు గొప్పోడు అంటూ ఆకాశానెత్తుకుంటున్నారు. మొన్నటి దాకా ఆపార్టీ ఎమ్మెల్యే ఎం చేసిండు అంటూ మాట్లాడినవారు ఇప్పుడు ప్రశంసలు కురిపిస్తుండటం చూస్తుంటే చూసే వారు ఎన్ని డబ్బులు ముట్టాయో ఇలా మాట్లాడుతున్నారు అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.ఎంతో నమ్మకంతో పార్టీ టిక్కెట్లు ఇవ్వగా కార్యకర్తలు కష్టపడి గెలిపిస్తే తీరా ప్రస్తుతం మోసం చేస్తున్నారు. గత ఉప ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఏమి కోల్పోయిందో మనం గమనించాలి. రాజకీయ జీవితం ఇచ్చిన మన బీఆర్ఎస్ పార్టీకి కష్ట కాలంలో పార్టీ నుంచి వెళ్లిపోయే నాయకులకు బుద్ధి చెప్పేవిధంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. దుబ్బాకలో ఇతర పార్టీల వారు ఎవరు గెలిచినా ఒరిగేదేమి లేదన్నారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, సోలిపేట సతీష్ రెడ్డి, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, సత్యం, కార్యదర్శి దయాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, సర్పంచ్లు వెంకటరామిరెడ్డి, శోభారాణి, అమృత భాయి, స్వామి, మాజీ ఎంపిటిసి రాజు గౌడ్, పాల రామా గౌడ్, తాడెం కృష్ణ, లక్ష్మారెడ్డి, బాగిరెడ్డి, మల్లారెడ్డి, ఇస్తారి, రామచంద్రం గౌడ్, బాలరాజ్ గౌడ్, మల్ల గౌడ్, దయాకర్ రెడ్డి, విష్ణు, సతీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



రెండు నియోజకవర్గాలలో నార్సింగి మండల ఓటర్ల ముఖ్యపాత్ర



నవతెలంగాణ - నార్సింగి
ఓటు ప్రజలకు వజ్రాయుధంతో సమానం. ఎన్నికలలో ప్రజలు వారికి నచ్చిన పార్టీకి, అభ్యర్థికి ఓటు వేసి గెలిపించి పరిపాలించే అవకాశం కల్పించారు. నార్సింగి మండలం రెవెన్యూ పరంగా ఒకటి ఉన్నా, మండల పరిధిలో రెండు నియోజకవర్గాలు వస్తాయి. మండలానికి చెందిన 4717 ఓటర్లు మెదక్ నియోజకవర్గంలో ఉండగా నూతనంగా 245 ఓటర్లు పెరిగి 4962 మంది అయ్యారు. ఇందులో 2405 పురుషులు కాగా మహిళలు 2557 ఉన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి చెందిన 8143 ఓటర్లకు 443 కొత్త ఓటర్ల చేరిక తో 8586 అయ్యారు. పురుష ఓటర్లు సంఖ్య 4175 కాగా మహిళలు 4411 ఉన్నారు. రెండు నియోజకవర్గాలలో మహిళా ఓటర్ల సంఖ్య పురుష ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్నది. నార్సింగి పట్టణంలో 2970 పురుషులు, 3149 మహిళలతో మొత్తం ఓటర్ల సంఖ్య 6119 మంది ఓటర్లు ఉన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మెదక్, దుబ్బాక నియోజకవర్గాల అభ్యర్థుల ఎన్నికలో నార్సింగి మండల ఓటర్లు ప్రధాన పాత్ర ఉండబోతుందన్న విషయం ఓటర్ల సంఖ్య ఆధారంగా తేట తెల్లమవుతోంది. మండల ఓటర్లు ఎవరిని ఆదరించబోతున్నారో వేచి చూడాల్సిందే.

అర్ధరాత్రి ఎంపీపీ ఇంట్లో ఈసీ అధికారుల తనిఖీలు

- ఎలాంటి నగదు లభించలేదని అధికారుల వెల్లడి

నవతెలంగాణ-బెజ్జంకి: నగదు పంపిణీ చేస్తున్నారనే ఎన్నికల కమిషన్ కు పిర్యాదు మేరకు మండల కేంద్రంలోని ఎంపీపీ ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించినట్టు ఎన్నికల తనిఖీల బృందం అధికారి విష్ణు వర్ధన్ తెలిపారు.తనిఖీలు నిర్వహించగా ఎలాంటి నగదు అనవాళ్లు లభించలేదని విష్ణు వర్ధన్ తెలిపారు.

అన్ని వర్గాలు కేసీఆర్ వైపే

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్
అన్ని సామాజిక వర్గాలు, అన్ని కార్య వర్గాలు ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు ఉండాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయమని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో కేబుల్ ఆపరేటర్లు, రియల్ వ్యాపారులు వేరువేరుగా సమావేశాలు నిర్వహించి ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందించినట్లు ఆయన తెలిపారు. లక్ష మెజార్టీతో ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపొందడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేసినట్లు ఆయన చెప్పారు. తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించడమే కాకుండా వారికి కావలసిన సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందించినట్లు ఆయన గుర్తు చేశారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ముందు వచ్చి వెళ్లిపోయే పార్టీలని ఆయన అన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రజల బాధలు పట్టించుకునేందుకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న కేబుల్ ఆపరేటర్ వారికున్న సమస్యలను ప్రభుత్వం వచ్చిన తర్వాత తక్షణ పరిష్కారం చేస్తుందన్నారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటు మాత్రం వస్తుందని ఆ తర్వాత పంట ఎండిపోయి రైతులు దిగులు చెందుతారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వ 24 గంటల విద్యుత్ అందిస్తుందని ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్, రియల్ వ్యాపారుల అసోసియేషన్ ఏకగ్రీవ పత్రాలను ఒంటేరు ప్రతాప్ రెడ్డికి అందించారు.

అభివృద్ధి కొనసాగించడానికి బీఆర్ఎస్‌కు ఓటేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ శనివారం తోటపల్లి, గాంధీనగర్, మాలపల్లి, మడద, రాములపల్లి, పొట్లపల్లి, బంజెరుపల్లి, కూచనపల్లి, పందిళ్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేపట్టారు. ప్రతి గ్రామంలో మహిళలు, ప్రజలందరూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రజల నుంచి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు బీఆర్ఎస్ శ్రేణులకు అపూర్వ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూడండి సతీష్ కుమార్ ను మరొకసారి ఆశీర్వదించండని అన్నారు. హుస్నాబాద్ ను రూ .9000 కోట్లతో అభివృద్ధి చేశామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిలబెట్టామని, మరొకసారి ఎమ్మెల్యే గా సతీష్ కు అవకాశం ఇవ్వలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశంలోనే నంబర్ స్థానంలో నిలబెట్టిందని అన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచిందన్నారు . పారిశ్రామిక రంగాలలో తెలంగాణకు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాల కంపెనీలు వస్తున్నాయని ఇదంతా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితమేనని, తలసరి ఆదాయంలో,విద్యా, వైద్య రంగాల్లో మన రాష్ట్రానికి సాటి దేశంలో ఏ రాష్ట్రం లేదన్నారు. 2023 బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజారాజకంగా తయారు చేశామని మేనిఫెస్టోలో ఉన్న అన్ని అంశాలు కచ్చితంగా అమలు చేసి తీరుతామని, కేసిఆర్ మాట ఇస్తే తప్పడని ఇప్పటివరకు రెండుసార్లు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని ,ఈ అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగించాలంటే మూడోసారి అధికారాన్ని బి అర్ ఎస్ కు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కేసిఆర్ ను ముఖ్యమంత్రిగా, హుస్నాబాద్ నియోజకవర్గం నుండి సతీష్ కుమార్ అనే నన్ను అతి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు గంగ మదన్మోహన్ రెడ్డి, తోడేటి రమేష్, పోలవేణి లత, గీకురు రాజేశ్వరి వెంకటేశం, దుండ్రా భారతి జనార్ధన్, ఎంపీటీసీలు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పలుచోట్ల వాహనాల తనిఖీ



నవతెలంగాణ కొండపాక
కొండపాక మండలంలోని పలుచోట్ల పోలీసులు శనివారం వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తొగుట సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ బిఎస్ఎఫ్ పోలీసులు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద జనగామ రోడ్డుపై, కుకునూరుపల్లి, చిన్న కిస్టాపూర్ స్టేజి వద్ద రాజీవ్ రహదారిపై వాహనాలను తనిఖీ చేసినట్లు కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

ప్రచార రథాలు సిద్ధం



నవతెలంగాణ-గజ్వేల్
ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ అసెంబ్లీ నుండి మూడోసారి సిట్టింగ్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి భారత రాష్ట్ర సమితి గజ్వేల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు ప్రచార రథాలను సిద్ధం చేసుకున్నారు. నియోజకవర్గంలోని ఉమ్మడి ఏడు మండలాలు తోపాటు కొత్తగా ఏర్పడ్డ మనోహరాబాద్, కుక్కునూరు పల్లి మండలాలు కూడా ప్రచార రథం లు సిద్ధం చేశారు. స్థానిక వైష్ణవి గార్డెన్లో వీటిని సిద్ధం చేసి ఉంచారు. శనివారం రాత్రి నుండి గ్రామాల్లో ప్రచార యాత్రను నిర్వహిస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నాయకులు తెలిపారు. ప్రతి మండలానికి ఒకటి రెండు లేదా ప్రచార రథం లు సిద్ధం చేసుకున్నారు. అంతేకాకుండా వాటిపై ముఖ్యమంత్రి కేసీఆర్ బొమ్మతోపాటు మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్ నియోజకవర్గ ముఖ్యనాయకులు ఫోటోలు అందులో పొందుపరిచారు. ఆకర్షంగా ప్రచార రతాలను తయారు చేశారు.

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-మిరు దొడ్డి
దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కేటయించినందుకు శనివారం మిరుదొడ్డి మండల కేంద్రం లో మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి దుబ్బాకలో కచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుస్తారన్నారు. కార్యక్రమంలో మిరుఃదొడ్డి మండల సెక్రెటరి పూధురి మహేశ్,చెన్నై భూపాల్ గౌడ్,మిరుదొడ్డి గ్రామా అధ్యక్షులు మద్దెల సుదర్శన్,మల్లుపల్లి గ్రామా ఆద్యక్షులు రత్న రెడ్డి,మీరుదొడ్డి మండల సోషల్ మీడియా నవాజ్,కాసులబాద్ గ్రామా ఆద్యక్షులు నరేశ్,చేప్యల గ్రామా ఆద్యక్షులు కన్నా రెడ్డి,ఆల్వాల్ గ్రామా అధ్యక్షులు నీరేటి రాజు,అందే గ్రామా ఆద్యక్షులు గణేష్,కొండపూర్ సోషల్ మీడియా ప్రశాంత్,ధర్మరం మహేందర్,నేరేళ్ళ వెంకట గౌడ్,నీరేళ్ళ కిష్ణ గౌడ్, కనుకయ్య పాల్గొన్నారు.

ఓట్ల కోసమే కేసీఆర్ పిట్ట కథలు

- జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్



నవతెలంగాణ-కోహీర్
ఎన్నికలు వచ్చాయని కేసీఆర్ తుపాకి రాముడిలా పిట్ట కథలు చెప్పేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మవద్దని జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం కోహీర్ మండల పరిధిలోని సజ్జాపూర్, ఖానాపూర్, కొత్తూర్(కె), పైడిగుమ్మల్, పైడిగుమ్మల్ తండా, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత తొమ్మిదేళ్ల పాలనలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కేసీఆర్ డబుల్ బెడ్ రూంలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కరికి కూడా ఇళ్ళు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ళు కట్టుకునే వారందరికీ రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జహీరాబాద్ నియోజకవర్గంలోని కంపెనీలలో స్థానికులకే 80శాతం ఉద్యోగాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ నలుగురు రాజ్యమేళుతున్నరని పేర్కొన్నారు.ఈ రాచరికపాలన విముక్తి కోసం, బడుగు బలహీన వర్గాల పార్టీ అయిన కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. అనంతరం బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేకర్? సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోచేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంలింగా రెడ్డి, ఎంపీపీ మాధవి , జడ్పీటీసీ రాందాస్, మాజీ సర్పంచ్ జై సింహా రెడ్డి, హర్షత్, ఎంపీటీసీ జాన్ రత్నం, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ.. ముగ్గురికి గాయాలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ శివారులో కలెక్టర్ కార్యాలయం వద్ద రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట నుంచి మోటార్ సైకిల్ పై వీరేశలింగం 45 నాగమణి 41 అనే దంపతులు కలెక్టర్ కార్యాలయం వెళ్లడానికి రాజీవ్ రహదారిపై యూటర్న్ తీసుకుంటుండగా సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళ్తున్న బైక్ ఢీ కొట్టింది దాంతో సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళుతున్న శివకు 36, సిద్దిపేట నుంచి కలెక్టర్ కార్యాలయం వెళ్తున్న వీరేశలింగంలకు తీవ్ర గాయాలయ్యాయి. నాగమణికి స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ లు చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.ఘటనలో గాయపడిన శివ కుడి చేయి విరిగిపోయింది ఆయన హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ కంపెనీ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి.

క్రమంగా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలి



నవతెలంగాణ-నంగునూరు

తల్లిదండ్రులు వారి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి సూచించారు. శనివారం నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. నర్మెట ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలన్నారు. ఇంటిదగ్గర సెల్ ఫోన్ టీవీకి దూరంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంచి ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.నంగునూరు ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రులు సమక్షంలో ప్రొగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సమావేశాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ



నవతెలంగాణ-నంగునూరు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో శనివారం సిద్దిపేట-హన్మకొండ రహదారిపై నంగునూరు మండలం ముండ్రాయి స్టేజి వద్ద రాజగోపాల్ పేట ఎస్ఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కువ మొత్తంలో డబ్బులను తరలించే క్రమంలో దానికి సంబంధించిన ఆధారాలు చూపాలని పేర్కొన్నారు.ఈ తనిఖీలో ఏఎస్సై,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సెప్టెంబర్-2023 మాసంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు శనివారం ఆర్టీసీ డిపోలో అభినందన సభ ఏర్పాటు చేసి డి ఎం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ డిపో కు అత్యధిక ఆదాయం తీసుకు వచ్చిన డ్రైవర్స్, కండక్టర్స్‌కు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరూ కలిసి కష్టపడి హుస్నాబాద్ డిపోను లాభాల బాటలో తీసుకురావాలని ,డ్రైవర్ , కండక్టర్స్ లు ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ఉద్యోగులకు పలు సూచనలు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ నర్సయ్య ,డిపో సూపరింటెంట్ శ్రీధర్, అకౌంటెంట్ లక్ష్మా రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లాకు మద్దతుగా సలాక్‌పూర్ కురుమ సంఘం ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-మద్దూరు

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తమ మద్దతు అని మద్దూరు మండలంలోని సలాక్ పూర్,గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానాన్ని పల్లా రాజేశ్వర్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్,వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం,మాజీ ఎంపీటీసీ సుద్ద ఐలయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి,నాంపల్లి చంద్రశేఖర్,కురుమ సంఘం నాయకులు ఐలయ్య,రాజు,లింగం, కనకయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామాలు



- బురుగుపల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో గ్రామాలన్నీ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచినట్లు గజ్వేల్ మండలం బూరుగుపల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్ మండలంలోని 25 గ్రామపంచాయతీలో ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. కోట్లాది రూపాయల నిధులు కేటాయించి సిసి రోడ్లు, మురికి కాలలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి సామాజిక వర్గానికి చెందిన ఆత్మగౌరవ భవనాలు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కిందన్నారు. మంత్రి హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గ ఉమ్మడి ఏడు మండలాలు అభివృద్ధిలో ముందు వెళ్తున్న అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించిన విధంగా మంత్రి హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆయన అన్నారు. అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మురికికాలలో స్మశానవాటికలు పల్లె ప్రకృతి వరులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అని చెప్పారు. గ్రామంలో ప్రజలు తెలంగాణ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్, ఆసరా పింఛన్ తదితర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు ఆయన గుర్తు చేశారు. అనేక అభివృద్ధి పనులను గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించి ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. దీనికి అంతటికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనత అని ఆయన అన్నారు. బీజెపి కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు అందుబాటులో ఉండవని ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో విద్యాబోధన



నవతెలంగాణ కొండపాక: ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యా బోధన సాగుతుందని అందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉండాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని సిరిసినగండ్ల కుకునూరు పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఇఒ మాట్లాడుతు తల్లిదండ్రులు విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కొరకై ఉదయం అల్పాహారం,మధ్యాహ్న భోజనం,పుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులను సెల్ ఫోన్లకు, టి.వి.లకు దూరంగా ఉంచాలన్నారు. తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ తప్పకుండా హాజరుకావలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పెద్ది విఠల్, సత్తయ్య ఎస్ ఎం సి చైర్మన్ ఐలయ్య పిఎసిఆర్ ట్రస్ట్ చైర్మన్ పొల్కంపల్లి నరేందర్ వైస్ చైర్మన్ అమరేందర్ కనకయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యం



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ కు లక్ష మెజార్టీ తీసుకొస్తామని అదే లక్ష్యంతో పని చేస్తున్నామని గజ్వేల్ మండలం మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు నాగిరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన గజ్వేల్ మండల మాజీ సర్పంచుల సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేసినట్లు ఆయన చెప్పారు. మాజీ సర్పంచులు ఐకమత్యంగా ఉండి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ మండలం అభివృద్ధి జరుగుతుందంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ఉండడంతోనేనని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో గజ్వేల్ మండలాన్ని అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి సాధ్యమైంది అన్నారు. మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం అభివృద్ధి తో ముందుకు వెళుతుందన్నారు. మాజీ సర్పంచులు బాలమణి . రాంరెడ్డి, కొమురయ్య , నర్సింలు, సత్యనారాయణ, దుర్గారెడ్డి , అశోక్ , శ్రీశైలం, మల్లికార్జున్, రాజా గౌడ్, రాజు , రాములు, పాల్గొని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన పార్టీకి భారీ మెజారిటీ కోసం పని చేస్తామని సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

మండల వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ శ్రీనివాస్‌కు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ మండలంలో వరి కోతలు ప్రారంభించి 15 రోజులు దాటిన అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు రైస్ మిల్లర్లకు తక్కువ ధరకు ధాన్యం అమ్ము కుంటున్నారని తెలిపారు. వెంటనే కేంద్రాలు ప్రారంభించి వడ్లు కొనుగోలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.తేలు ఇస్తారి ,వుల్లంపల్లి సాయిలు, చెరుకు వెంకట్ రెడ్డి, నూకల శ్రీనివాస్, సార్ల యాదయ్య ,పాకనాటి కొండలు, బోందం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లాలి

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్: భారత రాష్ట్ర సమితి పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకువెళ్లాలని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ యువత అధ్యక్షులుగా వర్గల్ మండలం మాజీ అధ్యక్షులుగా నాగరాజును నియమించారు. ఈ సందర్భంగా గజ్వేల్ లో వైష్ణవి గార్డెన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు కోసం యువత నడుము బిగించాలని ఆయన సూచించారు. పార్టీలో నాగరాజు సీనియర్ కార్యకర్తగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నాగరాజు జిల్లా యూత్ నాయకులు ఎంపిక చేసినట్లు వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కష్టపడినా ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఎన్నికల్లో యువత పాత్ర కీలకమైందని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లేలా యువత కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. విషయం నాగరాజు భుజస్కందాలపై వేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా నియమితులైన నాగరాజు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ సిద్దిపేట జిల్లాలో అన్ని స్థానాలు భారీ మెజార్టీతో గెలుస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ఆసరా.. ప్రతీ గడపకి సంక్షేమం

- రైతుబంధు వద్దన్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి
- కులగణను చేపట్టని బీజేపీ.. నేడు బీసీలను ముఖ్యమంత్రి చేస్తామనడం సిగ్గుచేటు
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు భరోసాను అందిస్తూ.. ప్రతీ పేదవాడి ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ఇంట్లో సంక్షేమం.. ఇంటి ముంగిట అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌ను ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయాన్ని అందించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ పటాన్చెరు మండల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీట్లను అమ్ముకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. మతతత్వ నినాదంతో ముందుకు వెళుతున్న బీజేపీలను తెలంగాణ ప్రజలు తరిమికొట్టడం ఖాయమన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పును ఇవ్వబోతు న్నారని, ప్రతిపక్షాల చెంప చెల్లుమనేలా మెజార్టీని అందించాలని కోరారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్, గౌతమ్, తదితరులు తమ మిత్రబృందంతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వివాహ విందులో పాల్గొన్న నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మహ్మద్ అయ్యుబ్ ఖాన్ బేకరీ వ్యాపారి కుమార్తె వివాహానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం హాజరై వధూవరు లను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాణిక్ ప్రభు గౌడ్, యస్.గోపాల్, మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, నబి సాబ్,శ్రీకాంత్,షఫీ పటేల్, నాజీమ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చూసి ఓటు వేయండి



నవతెలంగాణ-జహీరాబాద్

గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధికి చూసి తమకు ఓటేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు విజ్ఞప్తి చేశారు. మొగుడంపల్లి మండలంలోని గౌసబాద్ తాండా, గౌసబాద్‌లో ఆయన శనివారం పర్యటించారు. అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే బీఆర్ఎస్ మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ అరుణ విజయ్ మోహన్ రెడ్డి, ఆత్మ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ పవార్, టెలికాం మెంబర్ శంకర్ నాయక్, మాజీ జెడ్పీటీసీ మాణిక్యమ్మ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఇప్పేపల్లి మచెందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి మైలాన్ సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలానికి చెందిన నాయికోటి శ్రీనివాస్ అనే కార్మికుడు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా ఎంపీపీ రవీందర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని కార్మికుడి కుటుంబ నేపథ్యాన్ని మైలాన్ పరిశ్రమ యాజమా న్యానికి వివరించారు. దీంతో మృతుడి కుటుంబానికి రూ.7,50,000 సాయాన్ని మైలాన్ యాజమాన్యం శనివారం అందజేసింది.. ఈ కార్యక్రమం లో ఎంపీపీ రవీందర్ గౌడ్, వావిలాలవార్డు మెంబర్ సాయికుమార్, కరుణా కర్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను మోసగించిన సర్కార్



నవతెలంగాణ-కొండాపూర్

పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేస్తే.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చి.. ఎటువంటి చర్యలు చేపట్టకుండా మోసం చేశారని సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు విమర్శించారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తుండగా 34 రోజుల తర్వాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించి.. కార్మికుల నాయకులతో చర్చలు జరిపి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంత వరకు ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. కాబట్టి హామీ ఇచ్చి మోసం చేసిన సీఎం కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఓటమి కోసం పంచాయతీ కార్మికులందరం పనిచేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తామన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసే వారికే రేపు రాబోయే ఎన్నికల్లో గెలిపించుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు భాస్కర్, ప్రభాకర్, శ్రీను, విజయరావు, కృష్ణ, రాందాస్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం



నవతెలంగాణ-జిన్నారం

ఎమ్మెల్యే జిఎంఆర్ గెలుపు లక్ష్యంగా మండలంలో నిర్వహించాల్సిన ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహణ విడతల వారీగా కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



దామోదర్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పుల్కల్

చౌటపూర్ మండలంలోని చక్రాల గ్రామానికి చెందిన సుమారు 60 మంది బీఆర్ఎస్ యువకులు మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజ నర్సింహ సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ ప్రభు త్వం ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. దళితబంధు, గిరిజనబంధు, మైనార్టీ బంధు పేరుతో ప్రజలను పక్కదోవ పట్టించారని విమర్శించారు. ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకున్న ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని.. చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. పార్టీ చౌటకూర్ మండలాధ్యక్షు డుదశరథ్, సీనియర్ నాయకులు రజాక్‌అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకుని శనివారం మండల ముదిరాజులు చౌరస్తా నుంచి ఇటికేపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహాన్ని ముఖ్యఅతిథులుగా విచ్చేసిన దుద్యాల మఠం సద్గురు సర్వేశ్వరాంభిక శివయోగి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు చేతులమీదుగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సర్వేశ్వరాంభిక శివయోగి మాట్లాడుతూ.. వాల్మీకి జీవిత చరిత్రను వివరిస్తూ అందరూ మత్తు పదార్థాలు వదిలి.. ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు మాట్లాడుతూ.. ముదిరాజులందరు కలిసి కట్టుగా ఉంటేనే అన్ని రంగాల్లో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేవెళ్ల విజయ లక్ష్మి విఠల్ ముదిరాజ్, సంఘం మండలాధ్యక్షుడు రాజు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు జగన్నాథ్, గౌరవాధ్యక్షుడు ప్రణయ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యూటీషియన్ కోర్సులపై ప్రత్యేక శిక్షణ



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ కళాశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ బ్యూటీ అండ్ వెల్నెస్ కార్యక్రమాలను చేపడుతున్నారు. మియాపూర్ పట్టణానికి చెందిన గ్రీన్ ట్రెండ్స్ పార్లర్ ఫ్రాంచైజ్ మియాపూర్ నిర్వాహకులు కళాశాలలోని విద్యార్థులకు ఇంటర్నేషిప్ కార్యక్రమంలో భాగంగా బ్యూటీ అండ్ వెల్నెస్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపడుతు న్నారు. కళాశాలలోని విద్యార్థులకు గ్రీన్‌ట్రెండ్స్ పార్లర్ ప్రొప్రైటర్ మమత ప్రోత్సాహంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ శైలజ, ఒకేషనల్ టీచర్ సంతోషి తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 10 రోజులపాటు నెయిల్ ఆర్ట్, హైర్ స్టైల్, మెహెంది, బ్రైడల్ మేకప్ వంటి పలు అంశాల్లో విద్యార్థులకు స్వయంగా శిక్షణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం విద్యార్థులకు నిర్వాహకుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ఇవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుత తరుణంలో బ్యూటీషియన్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని బ్యూటీ పార్లర్ ప్రొప్రైటర్ మమత తెలిపారు. ఉచితంగా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు, యువతులు 040 - 48544544, 9652871166 నెంబర్‌ల ద్వారా సంప్రదించాలన్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ట్రెండ్స్ పార్లర్ మమత, ఒకేషనల్ టీచర్ సంతోషిలను ప్రిన్సిపల్ శైలజ ప్రత్యేకంగా అభినందించారు.

బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం





నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి మరోమారు భారీ మెజార్టీతో గెలవాలని పలువురు బీఆర్ఎస్ శ్రేణులు ఖేడ్ పట్టణంలోని 7వ వార్డులో గల రామందిర్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి.. ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ చైర్మెన్ రూబీనా నజీబ్, మాజీ ఎంపీటీసీ మూఢ రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌కు మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మేనిపెస్టో వివరించారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మరోమారు చంటి క్రాంతి కిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయి కుమార్, మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశికుమార్, వైస్ ఎంపీపీ బాబా పటేల్, శివశంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎఫ్‌లో వేతన ఒప్పందాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలో గల ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఎన్నికలు జరిగి దాదాపు ఎనిమిది నెలలు అవుతున్నా.. కంపెనీ యాజమాన్యం కార్మికులకు ఇస్తామన్న వేతన ఒప్పందం(అగ్రిమెంట్) ఇప్పటివరకు అమలు చేయకపోవడం చాలా బాధాకరమని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి దొడ్ల వెంకట్ అన్నారు. సదాశివపేట పట్టణ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు మాటమీద కార్మికులందరూ అభ్యర్థిని గెలిపించుకుటే.. అగ్రిమెంట్‌ను వెంటనే అమలు చేస్తామని చెప్పి యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు. వారికి 1800 మంది కార్మిక కుటుంబాల ఉసురు తగులుతుందన్నారు. ఇప్పటి వరకు అగ్రిమెంట్ అమలులో భాగంగా 40 సార్లు కార్మిక సమావేశాలు ఏర్పాటు చేసి విఫలం కావడం వారి చేతగానితనానికి నిదర్శనమన్నారు. కార్మికులపై కొంచమైనా కనికరం లేకుండా యాజమాన్యం ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. వీలైనంత త్వరగా కార్మికులకు న్యాయం చేయాలని.. లేని యెడల తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని.. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్కం విరేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాని ప్రతిపక్షాలు నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం మేమున్నావంటూ మేనిఫెస్టోలు ప్రకటించడం సిగ్గుచేటని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. దశాబ్ది కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించి, బీఆర్ఎస్ విజయంలో కీలకపాత్ర పోషించాలని కార్యకర్తలకు సూచించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రామచంద్రాపురం, భారతీయనగర్ డివిజన్ల విస్తృతస్థాయి సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం దశాబ్ది కాలంలో ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలుచేసి ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశామన్నారు. బీసీలను ముఖ్యమంత్రి చేస్తామంటూ బీజేపీ ప్రకటన చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. దేశంలో కులగనను చేసేందుకు మీన మీసాలు లెక్కిస్తున్న బీజేపీ.. బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తామనడం సిగ్గు చేటని విమర్శించారు. 60 ఏండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆర్థిక అసమానతలను తొలగించడంలో పూర్తిగా విఫలం చెంది నేడు పేదల సంక్షేమం కోసం పనిచేస్తామనడం.. వారి దుర్నీతికి నిదర్శనమని విమర్శించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత పదేండ్ల కాలంలో శాంతి భద్రత సమస్యలు లేకుండా పట్టణం పల్లె అని తేడా లేకుండా ప్రతి గ్రామం పట్టణాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్, సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పాడే మోసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రాయికోడ్

సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ శనివారం ప్రభాకర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని.. పాడే మోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభాకర్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి.. వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున పాటిల్, పార్టీ మండలాధ్యక్షులు భస్వరజ్ పాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ సిద్దన్న పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సిద్ధార్థకు కన్నీటి వీడ్కోలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, దళిత సంఘం నాయకుడు డి.శ్రీనివాస్ ఒక్కగానొక్క కుమారుడు డాక్టర్ సిద్దార్థ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. జహీరాబాద్ పట్టణంలో ఆయన అభిమానులు, మిత్రులు, కుటుంబ సభ్యుల కన్నీటి వీడ్కోలు మధ్య శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతకు ముందు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి అభిమానులు భారీ సంఖ్యలో ఆయన స్వగృహానికి చేరుకుని.. పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, మాజీమంత్రి చంద్రశేఖర్ భార్య ప్రమీల, మాజీ కౌన్సిలర్‌లు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

చెట్ల ఆకులతో వ్యాధులు నయం



నవతెలంగాణ-జహీరాబాద్

చెట్ల ఆకులు, రసాలతో ఎన్నో రకాల వ్యాధులు నయం చేయవచ్చని డీడీఎస్ మహిళలు అన్నారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(డీడీఎస్) పస్తా పుర్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో జూంగర్ బౌలితాండా, ఉప్పంపల్లీతాండాలో 'ఆరోగ్యం జాతర' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెట్ల ఆకులతో మందులు తయారు చేసే పద్ధతి.. ఏప రోగాలకు ఏవిధంగా వాటిని వాడుకోవాలి అనే దాని గురించి డీడీఎస్ 'ఆరోగ్యం జాతర' కోఆర్డినేటర్ పూలమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో కే.విజయలక్ష్మి ,మంజుల, చుక్కమ్మా, వినయ్ కుమార్, బాలయ్య, నాగమ్మ, పరమ్మ, కమలమ్మ గ్రామ సంఘం మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధిష్టానం పై..
బాబూ మోహన్ సీరియస్



- తొలి జాబితాలో టికెట్ కేటాయించకపోవడం పై అసహనం
- ఎన్నికల్లో పోటీ చేయబోను..
- పాత, కొత్త అధ్యక్షులు ఫోన్లు ఎత్తడం లేదు
- బీజేపీ టికెట్ అవసరం లేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం..

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర బీజేపీ అధిష్టానం పై మాజీ మంత్రి, బీజేపీ నేత పి. బాబూ మోహన్ సీరియస్ అయ్యారు. తనకు తొలి జాబితాలో అందోల్ స్థానం నుంచి టికెట్టు కేటాయించకపోవడంతో తీవ్ర అసహనానికి గురైన ఆయన.. శనివారం హైదరాబాదులో విలేకరుల సమావేశంలో పలు విషయాలు వెల్లడించారు. తనకు తొలి జాబితాలో టికెట్ కేటాయించడం లేదని తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం తీవ్రంగా వేసిందన్నారు. బీజేపీ పిలిస్తేనే పార్టీలోకి వచ్చానని.. ఐదేండ్లుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలకు 15 రోజులుగా ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నిస్తుంటే.. ఫోన్లు ఎత్తకుండా అవమానానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి కొడుకులను విడదీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయ బోనని, పార్టీ నుంచి కూడా ప్రచారం చేయబోనని స్పష్టం చేశారు. అధిష్టానం స్పందిం చడాన్ని బట్టి తాను పార్టీలో ఉండొచ్చో.. లేదో తెలుస్తుంద న్నారు. పార్టీ నుంచి తనకు ఎన్నో అవమానాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదవులు ఇస్తామని ఆశ చూపి ఇప్పటి వరకు మొండిచేయి చూపించారని పార్టీపై ఫైర్ అయ్యారు. తనపై ఆందోలు నియోజకవర్గంలో కూడా అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని వాటికి స్వస్తి పలికాలని సూచించారు. అందోల్ ప్రజలు తనను క్షమించాలని కంటతడి పెట్టారు. ఇన్నాళ్లు తనను ఓటర్లు ఎంతో ప్రేమగా చూసుకున్నారని భావోద్వేగానికి గురయ్యారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశానని కోట్లాది రూపాయల పనులు చేసిన ఎక్కడ రూపాయి లంచం తీసుకోలేదన్నారు. రాష్ట్ర అధ్యక్షుడికి.. తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

శాసన సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ, అవినీతికర బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ఐక్యతను దెబ్బ తీస్తున్నారని అన్నారు. ప్రాంతాల మధ్య, జాతుల మధ్య వైషమ్యాలు సృష్టించి ప్రజలపై దాడులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగాన్ని, ప్రకృతి వనరులను ధ్వంసం చేసి దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను మొత్తం కార్పొరేంట్ శక్తులకు దారా దత్తం చేసి వనరులను కొల్లగొడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రజలపై భారాలను మోపుతున్నారని, ప్రజలు తమ హక్కుల కోసం పోరాడకుండా చట్టాల్లో మార్పు చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల ను రూపొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం లో ఆకలి పేదరికం నిరుద్యోగం పెరిగిపోయిందని, తమకనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకునే విధంగా రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, ఈ విధానాలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో విఫలమైందని, అవినీతి అన్ని రంగాల్లో విచ్చలవిడిగా జరుగుతుందని, ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయకుండా ఎన్నికలలో హామీలు ఇచ్చే వరకే పరిమితం అవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరంభశూరత్వంగానే ఉంటున్నాయి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత విద్య, ప్రతి ఎకరానికి సాగునీరు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి పేదలకు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతి, నిర్మాణ లోపాల వల్ల ప్రాజెక్టు కు ప్రమాదం ఏర్పడిందని దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆ అప్పులు తీర్చుకోవడం కోసం ప్రభుత్వ భూములు కార్చువుగా కార్పొరేషన్లకు అమ్మేస్తున్నారని భవిష్యత్తు తరాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మళ్లీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి నవీన, దాసరి ప్రశాంత్, నాయకులు జాలిగపు శిరీష, బాలు తదితరులు పాల్గొన్నారు.



జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని గొల్లపల్లి సొసైటీ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్లు, సర్పంచ్ మమత విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులతో పాటు పలువులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. జగ్గారెడ్డి విజయం కోసం తామందరం కలిసి పనిచేస్తామన్నారు. గోపులారం ఉప సర్పంచ్ రాములు, వార్డు మెంబర్లు, గిర్మాపూర్ మాజీ సర్పంచ్ జయరాములు, మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, తమ్మలి బాయ్ తాండ, అనంతసాగర్ వివిధ గ్రామాల చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకటే దఫాలో చేస్తామన్నారు. చదువుకునే విద్యార్థులకు రూ.5 లక్షల రుణ సహాయం, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు, 200 యూనిట్ల లోపు ఉచితంగా కరెంటు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కొండాపూర్ ఎంపీటీసీ నరసింహారెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, కుమార్, నర్సింలు, ప్రభుదాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేడ్‌లో కర్ణాటక రైతుల ర్యాలీ

- అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు
- ఆర్డీఓ, డీఎస్పీ, ఎస్పైలకు వినతిపత్రాలు అందజేత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కర్ణాటకకు చెందిన పలువురు రైతులు నారాయణఖేడ్ పట్టణంలో శనివారం శాంతియుత ర్యాలీ చేపట్టారు. మంగళపేట్ నుంచి బసవేశ్వర చౌక్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా అశోక్ షెట్కర్ నివాసం వద్ద రైతులు దేవరాజ్ గౌడ, పెన్నాని గైడ, భూమికలతో పాటు పలువురు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఐదు గ్యారంటీ స్కీముల హామీలిచ్చి.. ఏ ఒక్కటి అమలు చేయట్లేదని ఆరోపించారు. గతంలో రైతులకు ఎనిమిది గంటల విద్యుత్ ఇచ్చేవారని.. కానీ నేడు రెండు గంటలే ఇస్తున్నారని మండిపడ్డారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. అందుకే కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని.. ఇక్కడి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ర్యాలీ చేపట్టామన్నారు. తమకు ఏ పార్టీతో సంబంధం లేదన్నారు.

అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు..

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఈ ర్యాలీని అడ్డుకున్నారు. ర్యాలీ చేపట్టేవారు కర్ణాటక రైతులు కాదని.. అసలు వారే కర్ణాటక వాసులే కారని ఆరోపించారు. కాంగ్రెస్ పై నిందలు వేయడానికే బీఆర్ఎస్ ఈ ర్యాలీలు చేయిస్తున్నదన్నారు. అందుకే ఈ ర్యాలీని అడ్డుకున్నట్టు చెప్పారు.

ఆర్డీఓ, డీఎస్పీకి కాంగ్రెస్ నాయకుల వినతి పత్రాలు

ఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫేక్ కర్ణాట క రైతులు ప్రచారం చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకో వాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆర్డీఓ, డీఎస్పీ, స్థానిక ఎస్సైకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, తెలంగాణ రాష్ట్రఎస్టీ సెల్ అధ్యక్షులు భీమ్రావు నాయక్, నారాయణఖేడ్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



కేసీఆర్ విజయంతోనే ప్రజా సంక్షేమం



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలో తిరిగి కేసీఆర్ సీఎంగా ఉంటేనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చెట్లగౌరారం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వినూత్నంగా మిర్చి బండి వద్ద మిర్చీలను కాలుస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గేలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ యంజా సుధాకర్‌రెడ్డి, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఆత్మా కమటి డైరెక్టర్ బండారు భిక్షపతి, సర్పంచ్ నర్సయ్య, ఉపసర్పంచ్ శ్రీహరిగౌడ్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, నరేన్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. శనివారం వెల్దుర్తి ఎంపీపీ హనుమన్నగారి స్వరూప నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు హనుమన్నగారి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజీరెడ్డి సమక్షంలో 200 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఉన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీలు



నవతెలంగాణ-మెదక్

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలింది. శనివారం మెదక్‌లోని పార్టీ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో చిన్నశంకరంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీటీసీలు మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శివకుమార్‌తో పాటు గజగట్లపల్లికి చెందిన ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు మాందాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రవి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యాదగిరితో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ సీఎం సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

నారాయణఖేడ్‌లో ఈ నెల 30వ తేదిన నిర్వహించే ముఖ్యమంతి్రి బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి పంతులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పిటిసి విజయరామరాజు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, సరిత మలేష్ తదితరులు పాలన్గొన్నారు.

కాంగ్రెస్ సంబరాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీ రెండో విడతతో నర్సాపూర్ నియోజకవర్గ నుంచి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిని ప్రకటించడంతో శనివారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని పూలమాలవేసి శాలలతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తామని ఆ పార్టీ నాయకులు తెలిపారు.

కేసీఆర్ నిరంకుశ పాలన అంతం కావాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలనకు అంతం పలకాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజక వర్గంలో బీసి నాయకులు ఏకతాటిపైకి వచ్చి బీసీ నాయకులు, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రదాన కార్యదర్శి బక్క వెంకటేష్, సింగం శ్రీకాంత్, కొల్టూరి నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్





నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్‌లో ఆదివారం జరగనున్న మున్నూరు కాపుల కృతజ్ఞత సభను జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘాలు, నాయకులు, మున్నూరు కాపులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్ కోరారు. శనివారం స్థానిక పిట్లం బేస్‌లోని సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మున్నూరు కాపు ఆత్మీయ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వృద్దిరాజు, రవిచంద్ర, రాష్ట్ర మున్నూరు కాపులు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్నూరు కాపులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు శేఖర్, సుమన్, ప్రసాద్, మైపాల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మున్నూరు కాపులందరూ ఐక్యంగా ఉండాలని తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో పేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆయనను పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న మెదక్‌లో మున్నూరు కాపు సంఘం జిల్లా సభ నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో మున్నూరు కాపులందరూ ఐక్యంగా ఉండి మన సత్తా చాటాలన్నారు. మున్నూరు కాపులను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మున్నూరు కాపు సంఘం బాధ్యులు, పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ బోండ్ల దత్తు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, సర్పంచులు సరిత మల్లేశం, ఉదయశ్రీ సూర్యప్రకాష్, దమ్మ సాయిలు, సంఘం బాధ్యులు బుగుడాల సాయిలు, సుభాష్ కృష్ణ, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలలో రాణించాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

క్రీడాకారులు శిక్షణ శిబిరంలో శిక్షకులు నేర్పిన మెళుకువలను సాధన చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలలో రాణించి తెలంగాణకు మంచి పేరు తేవాలని బోయిన్పల్లి సిఐ రవి, మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న తెలంగాణ సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సందర్బంగా వారు మాట్లాడుతూ మంచి క్రీడాకారులుగా ఎదిగి సాఫ్ట్‌బాల్ క్రీడల్లో రాణించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శోభన్ బాబు, అభిషేక్ గౌడ్ ,కోశాధికారి రేణుక ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరంకు దాతలైన వేంకట రెడ్డి, శ్రీనివాస్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి గోవర్ధన్ గౌడ్, కోచ్‌లు రేణుక, షానవాజ్‌లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బీజేపీకి షాక్ ఇచ్చిన బూత్ ఇన్‌చార్జి



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు మండలంలో రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీలలో చేరికలు జోరందుకున్నాయి. నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, బూత్ ఇన్‌చార్జి వేణు, పలువురు కార్యకర్తలు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్త ప్రభాకర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వేణు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తనకు ఎంతగానో ఆకట్టుకున్నాయని, మండలంలో ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృధి పనుల పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరామని, ఇంకా చాలా మంది కార్యకర్తలు బీజేపీ కార్యకర్తలు నాయకులు త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, మండలంలో పార్టీ పటిష్టతకు, కొత్త ప్రభాకర్ రెడ్డి కి అత్యధిక మెజారిటీ కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు గణేష్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

హాజరుకానున్న మంత్రి హరీష్ రావు



నవ తెలంగాణ-నర్సాపూర్

పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డిలు తెలిపారు. చాముండేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాట్లను శనివారం పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్ రావు హాజరవుతున్నట్లు తెలిపారు . ఈ సమావేశంలో మంత్రి హరీష్ రావు ఎన్నికల శంఖరావంను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం పునరుద్ధరణ



నవ తెలంగాణ - సిద్దిపేట

హిందువాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ విగ్రహ పునరుద్ధరణ చేస్తున్నట్లు హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బస్వరాజ్ సత్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ శివాజీ విగ్రహ పునరుద్ధరణ కోసం భూమి పూజ దసరా రోజు మొదలు పెట్టడం జరిగిందని, హిందూ వాహిని ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల క్రితం చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని, దీనిని ఇప్పుడు పునరుద్ధరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాల శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కిరణ్ కుమార్, జిల్లా బాధ్యులు ఎస్ ప్రశాంత్, రాజు, పరశురాములు, శ్రీకాంత్, కలల్ శ్రీనివాస్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

పుస్తెలతాడు చోరీ

నవతెలంగాణ కొండపాక

బైక్ పై వెళ్తున్న మహిళ మెడ నుంచి మరో బైక్ పై వెంబడించిన వ్యక్తి పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన కుకునూరు పల్లి మండలం మేదినిపూర్ శివారులో జరిగింది. వివరాల్లోకి వెళితే ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం తపాస్ పల్లి గ్రామానికి చెందిన ఈల కనకవ్వ తన బంధువులైన ప్రశాంత్, అనూష లతో కలిసి కుకునూరు పల్లి సంతకు వచ్చి తిరిగి బైక్ పై ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో మెదినిపూర్ ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద ఎవరో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫాలో అవుతూ వెనకనుంచి కనకవ్వ మెడలోని పుస్తెలను నల్లపూసలను తెంపుకొని పరారయ్యాడు. ఇట్టి చైన్స్ స్నాచింగ్ విషయాన్ని తెలుసుకొన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఇతర సాంకేతిక సహాయంతో నేరస్తులను త్వరగా పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

పరిస్థితి విషమించి మహిళ మృతి

నవతెలంగాణ-బెజ్జంకి

పురుగుల మందు తాగి అత్మహత్యకు పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు రెడ్డి కనుకవ్వ(51) శుక్రవారం తన భర్త మందలించి ఇంటి నుండి వేళ్లిపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి అత్మహత్యకు పాల్పడింది.తన కుమారుడు గమనించి మేరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ యందు కరీంనగర్ ప్రభుత్వాస్పత్రకి తరలించారు.చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది.మృతురాలి కుమారుడు రెడ్డి తిరుపతి రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

పద్మకు మద్దతుగా గిరిజన నాయకులు ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి మద్దతుగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం నుంచి గిరిజన నాయకులు భీలు నాయక్ ప్రచారాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆయన శనివారం నిజాంపేట మండలపరిధిలోని బచ్చురాజ్ పల్లి, నగరం తండా, జెడ్ చెరువు తండా, వెంకటాపూర్ తండా, కాసిం పూర్ తాండ, గ్రామంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీ కన్వీనర్ ధరావత్ రామచందర్ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం ఎంపీటీసీ కనక నాయక్, నర్సింలు నాయక్, మాలవత్తు సత్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి చిత్రం ఆవిష్కరణ



నవ తెలంగాణ- గజ్వేల్ : రామాయణం సృష్టికర్త ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని వాల్మీకి చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి శనివారం చిత్రీకరించారు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి పూజించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ బోయవాని కలం నుండి జాలువారిన రామకథ నేడు భారతీయుల గుండెల్లో ఆరని జ్యోతిగా వెలుగుతూ ఉందన్నారు.

మృతుల కుటుంబాలకు ఎంపీపీ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తుశాలపురం రవి తల్లి,మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మల్లారపు రాజు తండ్రి స్వామి,మృతి చెందడంతో మృతుల కుటుంబాలను మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం వేరువేరుగా మొత్తం 20 వేలు అందించారు. అదేవిధంగా దూల్మిట్ట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రామరాజు తండ్రి మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. పిఎసిఎస్ చైర్మెన్ నాగిళ్ళ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మెన్ ఇర్రి రాజి రెడ్డి, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, నందన బోయిన నర్సిములు, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లగొప్పుల రాములు, యూత్ నాయకులు డాకూరి తిరుపతిరెడ్డి, దండు సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య రామ్ రెడ్డి మానేపల్లి ప్రభాకర్, శెనిగరం స్వామి,బావండ్ల పల్లి కృష్ణ, వెంకటేష్, మల్లారెడ్డి.శంకర్,సుద్దాల కరుణాకర్, సుమన్, అమర్, పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ పార్టీ రెండవ సారి లిస్టులో ఎమ్మెల్యే అభ్య ర్థిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి పెరు రావడంతో శనివా రం మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో ఈద్ దర్గా వద్ద శ్రీనివాస్ రెడ్డి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాతా శిశు ఆసుపత్రుల్లో వైద్య సేవలు ప్రారంభం



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇటీవల 100 పడకల మాతా శిశు ఆసుపత్రిలో శనివారం నుండి వైద్య సేవలు ప్రారంభించారు. ఈ విషయాన్ని మాతా శిశు ఆరోగ్య కేంద్రం బాధ్యులు వాసు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాత శిశు సంక్షేమ ఆసుపత్రిని ఆయన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాతా శిశు ఆరోగ్య కేంద్రం బాధ్యులు వాసు మాట్లాడుతూ ఆసుపత్రిలో రూమ్ నెంబర్ 13 లో ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు కొత్త ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన చెప్పారు. నిన్న మొన్నటి వరకు గజ్వేల్ 100 వంద పడకల జిల్లా ఆస్పత్రిలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించమని ఆయన చెప్పారు. ప్రతిరోజు ఇక నుండి చిన్నాన్నకు టీకాలు నూతన ఆసుపత్రిలోనే ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయాన్ని తెలుసు కునేందుకు 9908472511 నెంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నిరు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ - సిద్దిపేట

కారు ప్రమాదంలో సిద్దిపేటకు చెందిన వైశ్య దంపతులు బండ లావణ్య, బండ అశోక్ లకు తీవ్ర గాయాలు కాగా, వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 50 వేల ఆర్థిక సాయం అందించినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ కారు ప్రమాదంలో లావణ్య వెన్నుపూస విరగడం తో పాటు, తల పైన గాయాలు అయ్యాయని, అశోక్‌కు రిబ్స్ ఫ్రాక్చర్ అవ్వడం తో హార్ట్ లో రక్తం గడ్డ కట్టిందని తెలిపారు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఆర్యవైశ్య మహాసభ పక్షాన ఆదుకున్నామని తెలిపారు. జిల్లాలో ఆపదలో ఉన్న పేద ఆర్యవైశ్యులకు ఎంతోమందికి జిల్లా సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యుడు అయిత పురుషోత్తం, మహిళా విభాగం కార్యదర్శి మాంకాల నాగరాణి, జిల్లా మహిళా విభాగం కోశాధికారి మర్యాల వాణి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, సిద్దిపేట డివిజన్ చైర్మన్ గంప కృష్ణమూర్తి, వాణిజ్య విభాగం చైర్మన్ యాద శ్రీనివాస్, సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంకాల నవీన్ కుమార్, యువజన విభాగం నాయకులు సంతోష్ కుమార్, బాలయ్య, సేవాదళ్ నాయకులు గట్టు సదానందం, మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

- 210 కేంద్రాల్లో కొనుగోళ్లు షురూ
- ఎ గ్రేడ్ ధాన్యానికి రూ.2203 మద్దతు ధర
- ఏలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు
- జిల్లా సివిల్ సప్లయి అధికారి వనజాత



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 210 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రారంభించామని జిల్లా సివిల్ పస్లయి అధికారి వనజాత తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 293950 టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాట్లు చేశామన్నారు. వర్షాకాలం అయినందున వర్షాలు పడితే ధాన్యం తడవకుండా ఉండేందుకు తార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్ని బ్యాగుల కొరత లేకుండా తెప్పించామన్నారు. ధాన్యం భద్రపర్చేందుకు ఎఎంసీ గోదాములను వినియోగించుకునేందుకు తగు చర్యలు తీసుకున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ట్యాబ్, టార్పాలిన్లు, మోయిస్టర్ మీటర్ విధిగా ఉండేలా చూశామన్నారు. చిన్న కేంద్రాల్లో 15 మంది, పెద్ద కేంద్రాల్లో 30 మంది హమాలీలు ఉండేలు చూస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌లో విద్యుత్, నీటి వసతి, షెడ్ ఏర్పాట్లు చేశామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లు పాయింట్లకు రవాణా చేసేందుకు వాహనాల్ని సమకూర్చుతున్నామన్నారు. ఏ సెంటర్‌కు కేటాయించిన వాహనం ఆ సెంటర్ ధాన్యాన్ని రవాణా చేసేలా చూస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌లో ట్రక్‌చీట్ నెంబర్, సెంటర్ పేరు పోటో తీసి గ్రూపులో పెట్టాలని ఆదేశించామన్నారు. రైస్ మిల్లులు ధాన్యం వెంట వెంటనే దిగుమతి చేసుకునేలా చూడాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.2203, సాధారణ గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు వారి ఖాతాల్లో జమచేయబడుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో సివిల్ సప్లయ్, రెవెన్యూ, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ వేరు వేరు కాదు

కాంగ్రెస్ ను ఆదరిస్తే ప్రజాసేవ చేస్తా
మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీజేపీ బీఆర్ఎస్ పార్టీ రెండు పార్టీలు వేరువేరు కాదని, బీఆర్ఎస్ పాలన నుంచి ప్రజలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలోని శుభం గార్డెన్ లో కాంగ్రెస్ బూతు లెవెల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి అర్ ఎస్ పాలన నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. పదేండ్లలో కెసిఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయాడన్నారు. హుస్నాబాద్ గొంతు ఆసెంబ్లీలో వినబడాలంటే కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలన్నారు. 33 రోజులు కష్ట పడి కార్యకర్తలు భారీ మెజార్టీ తీసుకు వస్తే ఐదు సంవత్సరాలు మీ సేవ చేసుకుంటానన్నారు. తెలంగాణలో బిజెపి లేదని ,దాని పని అయిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు , మండల అధ్యక్షుడు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగాపల్లి ఐలయ్య, వెన్నె రాజు, కృష్ణ స్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అందోల్ అభివృద్ధి చేసుకుందాం



నవ తెలంగాణ-టేక్మాల్

రాజకీయాలకతీతంగా ఐక్యమైన రోజు అందోల్ అభివృద్ధి అవుతుందని అందోల్ అసెంబ్లీ బీఎస్పీ మ్మెల్యే అభ్యర్థి డా.ముప్పారం ప్రకాశం అన్నారు. కుసంగి, దన్నారం, పాల్వంచ గ్రామాల్లో బి.ఎస్.పి.పార్టీ ఓటేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పారం ప్రకాశం గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కుసంగి గ్రామానికి చెందిన ప్రముఖులు మెదక్ జిల్లా జెడ్పి కోప్షన్ మెంబర్ సయ్యద్ యూసుఫ్, మరియు గ్రామ మాజీ సర్పంచ్ మొగుల్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంగమేశ్వర గౌడ్, ఎంపీటీసీ లచ్చమ్మ భర్త అంజయ్య లను కలిసి రాబోయే ఎన్నికలలో బీఎస్పీ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ధన్నారం గ్రామంలో గడపగడపకు ప్రచారం అనంతరం పాల్వంచ గ్రామంలో ప్రచారం చేసే క్రమంలో బహుజన నాయకులు బన్నయ్య బీఎస్పీ నాయకులకి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పారం ప్రకాశంల బృందానికి భోజన ఏర్పాట్లు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో బిఎస్పి అందోల్ అసెంబ్లీ అధ్యక్షులు పల్లె కుమార్ గౌడ్, ప్రధానకార్యదర్శి బుడ్డోల్ల పాపయ్య కార్యవర్గ సభ్యులు ధన్నారం శేఖర్, టేక్మల్ మండలం ఉపాధ్యక్షులు గంగోల్ల నగేష్, వాట్పల్లి మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు కమలాకర్, కృష్ణ, రవి, భూమేష్, ప్రేమ్, పోచయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లిలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 7 గంటలకు మండలంలోని జప్తిలింగారెడ్డి పల్లి లో సింగరాల మల్లన్న దేవాలయం వద్ద ప్రత్యే క పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభం చేయనున్నారని తెలిపారు. అనంతరం ఎల్.బంజేరుపల్లి,లింగాపూర్, వేంకట్రావు పేట, చందాపూర్,రాంపూర్,తొగుట,లింగంపేట గ్రామాల లో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర వర్మ,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,నాయకు లు చిలువేరి రాంరెడ్డి,చిలువేరి మల్లారెడ్డి,బక్క కనకయ్య,పాత్కుల వెంకటేశం,సురేష్ గౌడ్,స్వామి గౌడ్,తిరుపతి రెడ్డి,పులిందర్ రెడ్డి పాల్గొన్నారు.

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి విజయం ఖాయం

నవ తెలంగాణ మిరు దొడ్డి

దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ దుబ్బాక బ్లాక్ అధ్యక్షుడు వెంకట్ మండల అధ్యక్షుడు బానర్సగౌడ్లు అన్నారు. చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన సందర్భంగా అక్బర్ పెట్ భూంపల్లి మండల కేంద్రం లో టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం ప్రతీ కార్యకర్త సమన్వయంతో పనిచేయాలన్నారు. చెరుకు ముత్యం రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గజబింకర్ అశోక్, జెనరల్ సెక్రటరీ కొనపురం బాలు, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరుపల్లి తరుణ్ పిలుపునిచ్చారు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమటం మల్లేషం, అక్బర్ పెట్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూతురు సుమలత,చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-బెజ్జంకి

ఆనారోగ్య కారణంతో వ్యక్తి ఉరేసుని అత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుండారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మృతుని భార్య కథనం మేరకు కొంపల్లి సంజీవ్(45)వ్యవసాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత కొద్దిరోజులుగా ఆనారోగ్య కారణాలతో బాదపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో శు క్రవారం సంజీవ్ ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు.శనివారం ఉదయం తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య ఇందిర పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.మృతుని ఇద్దరు కుమార్తెలున్నారు.

మల్లన్న ఆలయంలో ప్లంబింగ్ వస్తువుల అపహరణ

నవతెలంగాణ - కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో నీటి సరఫరా చేసే వస్తువులు అపహరణకు గురైన ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లన్న ఆలయంలో తోటబావి వద్ద షెడ్డులో ప్లంబింగ్ సామాన్లు ఉన్నాయని, తాళం పగులగొట్టి ఉండడంతో రూ.70 వేల విలువ చేసే వస్తువులు దొంగిలించబడ్డాయని ప్లంబింగ్ ఇంచార్జ్ సార్ల విజయ్ కుమార్ ఆలయ ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను విచారిస్తున్నట్టు సమాచారం.

ఆపదలో అండగా చిన్ననాటి మిత్రులు

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు నేరెళ్ళ హరీష్ తల్లి నేరెళ్ళ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని మిత్రులు వారి కుటుంబానికి రూ.13 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. మిత్రుడు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నాడని తెలుసుకొని స్పందించిన చిన్ననాటి మిత్రులను గ్రామస్థులు వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి మంచిపేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రధాన కూడళ్ళ వద్ద వాహనాలను శనివారం విస్తృతంగా పోలీసులు తనిఖీ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు హుస్నాబాద్ సీఐ కిరణ్ తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బలగాలతో కలిసి ఆకస్మిక వాహనాలు తనిఖీ నిర్వహించామన్నారు. ఎవరైనా అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేని నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు కురిచేసే వస్తువులను, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు తిరుపతి, మహేష్, వివేక్, శ్రీనివాస్, కేంద్ర బలగాలు, పోలీస్ కానిస్టేబుల్‌లు తదితరులున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ భోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నూతన వస్త్రాలను ధరించి అమ్మ వారి ఆలయానికి డప్పుచప్పుల్ల మధ్య భోనాలతో ఊరిగింపుగా బయలుదేరారు. ఆలయం వద్ద భోనాలను ఒకచోట పేర్చి తమ పిల్లపాపలను సల్లంగా చూడాలంటూ, వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు సంతోషాలతో మెదలాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామస్థులంతా ఒకేసారి భోనాలను ఊరేగింపుగా వెళ్ళగా పలువురిని ఆకర్షించి పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మహిళలు, కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీలకు చెందిన 10 మంది బైండోవర్

నవతెలంగాణ-తొగుట

వివిధ పార్టీలకు చెందిన 10 మందిని బైండోవర్ చేశామని ఎస్ఐ లింగం తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధి లోని పలు గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన 10 మందిని తొగుట తహసీల్దార్ శ్రీకాంత్ ముందు బైండోవర్ చేశామని అన్నారు.

సిఎం సహాయ నిధి అందజేత

నవతెలంగాణ-మర్కుక్

మండలం శివారు వెంకటాపూర్ అ గ్రామానికి చెందిన కానమైన శివమ్మ కు సిఎం సహాయ నిధి రూ.60 వేల చెక్కును ఎంపీటీసీ తుమ్మల లక్ష్మి నర్సమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య శనివారం అందజేశారు. కార్యక్రమంలో పుట్ట బాల నర్సయ్య, గుల్లపల్లి కిషన్ గౌడ్, మరల స్వామి, కొరివి కనకయ్య, కొరివి నాగరాజు, గుర్రాల బాబు, గుర్రాల కరుణాకర్, కానమైన రమేష్, తదితరులున్నారు.

రైతులు పండించిన పంట దళారుల నోట్లోకి

- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని ప్రభుత్వం
- యథేచ్ఛగా దళారులు కొనుగోలు కేంద్రాలలో కాంటా

నవతెలంగాణ-మద్దూరు

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోసి విక్రయించుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే,ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో.కొనుగోలు కేంద్రాల వద్ద దళారులు రైతులను మభ్యపెట్టి క్వింటాలకు 1700 రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు.ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటను కొనేందుకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దాన్యం కొనుగోలు దళారులు యదేచ్ఛగా కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను తీసుకువచ్చి కాంటా పెట్టుకొని రైతులను దోచుకుంటున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు మండిపడుతున్నారు.



మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయవలసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో.కల్లాల నిండా రైతులు దాన్యం రాశులు పోసి కొనుగోలు కేంద్రం కోసం కళ్ళు కాసేలా ఎదురుచూస్తున్నారు,ఈ క్రమంలో దాన్యం రాశులను చూసిన దళారులు రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకు ధాన్యాన్ని తీసుకొని జేబులు



నింపుకుంటున్నారు,ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర 2200,ఉంటే దళారులు రైతులకు క్వింటాలుకు 1700,రూపాయలు చెల్లించి ధాన్యాన్ని దోచుకుపోతున్నారు,ఇప్పటికైనా స్పందించి జిల్లా అధికారులు దళాని వ్యవస్థను నిర్మూలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఏసీపి సురేందర్ రెడ్డి అన్నారు. నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం శనివారం నారాయణరావుపేట్ మండల కేంద్రంలో మరియు తోర్నాల, రాఘవాపూర్, గ్రామాలలో సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, రూరల్ సీఐ చేరాలు, ఎస్ఐ కిరణ్ రెడ్డి, కేంద్ర బలగాలు అధికారులు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందితో కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.మరియు ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని మరియు ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. మద్యానికి మరియు డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా ,నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగినది. గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని మీకు నచ్చిన



మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

మా జాతి బిడ్డల భవిష్యత్ మాకు ముఖ్యం

- గజ్వేల్ చేరుకున్న మహా పాదయాత్ర
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం కీలక దశకు చేరుకుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్ర గజ్వేల్‌కు చేరుకుంది. అనంతరం గజ్వేల్ ప్రెస్‌క్లబ్‌లో నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులను గజ్వేల్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నం నవంబర్ 18న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానించాలని జాతీయ కమిటీ తీర్మానం చేసిందన్నారు. ఈ విశ్వరూప మహాసభకు దేశంలో నుండి పార్టీలకు అతీతంగా లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూ కీలకదశకు చేరుకుందన్నారు .ఎన్నో ఏళ్ళుగా మాదిగల హక్కుల కోసం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగినప్పుడే మా పిల్లల భవిష్యత్తు మరింత చైతన్యం అవుతుందన్నారు. ఏ పార్టీ నాయకులైన మాదిగలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. జాతి బలోపేతానికి బిడ్డల భవిష్యత్తు కోసం ఈ కార్యచరణ జాతీయ కమిటీ తీర్మానం మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ విశ్వరూప మహాసభ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మన శక్తి, మన ఐక్యత



పెంపొందించుకున్నప్పుడే జాతి బాగుపడుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా నవంబర్ నెలలో జరిగే సభకు ప్రతి ఒక్కరు కంకణబద్ధంగా అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. నాయకులు మైసరాములు, సల్ల శ్రీనివాస్, ముంద్రాతి కృష్ణ,డాకని కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఐడిఏ బొల్లారంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం: ఐడిఏబొల్లారంలో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నందున స్థానకంగా ఫైర్ స్టేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఐడిఏ బొల్లారంలో కొన్ని వందల పరిశ్రమలు ఉన్నప్పటికీ ఫైర్ స్టేషన్ లేకపోవడం విచారకరమన్నారు. చిన్న కంపెనీల నుంచి మొదలు పెడితే భారీ, మధ్యతర పరిశ్రమల వరకు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయని.. వీటిలో సుమారుగా 30 వేల మంది పైన కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వేసవికాలం వస్తే అనేక పరిశ్రమల్లో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రత్యేకంగా ఫార్మా కంపెనీల్లో అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఫైర్ స్టేషన్ లేకపోవడం ద్వారా కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరుగుతున్నదని.. అలాగే విలువైన కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్నారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దష్టికి ఎన్నిసార్లు తెచ్చినా.. ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ఫైర్ స్టేషన్ ఏర్పడే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పరిశ్రమలకు అనుమతి ఇవ్వడం కాదు పరిశ్రమలు ఏర్పాటు చేసిన తర్వాత రక్షణ చర్యలు, తగిన జాగ్రత్తలు కూడా ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఇటీవలే ఐగ్రో కంపెనీలో అగ్నిప్రమాదం జరిగిందని, గ్రాన్వెల్స్ అగ్నిప్రమాదంలో ఒకరు మృతి చెందారన్నారు. మైలాన్‌లో అగ్నిప్రమాదం జరిగి ముగ్గురు చనిపోయారని.. ఫార్మా, కేకులే, ఎస్ఎంఎస్ ఇలా అనేక పరిశ్రమల్లో కూడా ప్రమాదాలు జరిగాయన్నారు. కాబట్టి తక్షణమే స్థానికంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

30 రోజులు పార్టీ కోసం పని చేయండి

నవ తెలంగాణ దౌల్తాబాద్

పార్టీ కోసం 30 రోజులు పని చేస్తే 60 నెలలుగా సేవ చేస్తానని దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి దౌల్తాబాద్ చేగుంట మండలాల ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత దశాబ్ద కాలం అవకాశం కల్పించిన అభివృద్ధికి ఏ మాత్రం చేశారో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ప్రశ్నించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మనపై నమ్మకం ఉంచి శ్రీనివాస్ రెడ్డిని అభ్యర్థిని కేటాయించడంతో కార్యకర్తలే ఎమ్మెల్యేగా గుర్తించే పార్టీ కాంగ్రెస్ పార్టీని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కలుగుతుందన్నారు. దుబ్బాక అభివృద్ధి అంటేనే ముత్యం రెడ్డి అన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. రైతుల కోసం చెక్ డ్యాములు మహిళా భవనాలు అంగన్వాడి భవనాలు రోడ్లు సిసి రోడ్లు మురికికాల నిర్మాణాలు కళాశాల భవనాలు పాఠశాల భవనాలు నిర్మించిన ఘనత ముత్యంరెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ రాయపోల్ చేగుంట నర్సింగ్ మండలాల అధ్యక్షులు ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు